

# మధిర నా ప్రాణం

అనుక్షణం మధిర అభివృద్ధి కోసమే పాటుపడుతున్నా

ఆశీర్వదిస్తే భావితరాలు ఫలాలు అనుభవించేలా అభివృద్ధి చేసి చూపిస్తా

రోడ్ షో హాజరైన అశేష జనవాహిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 08, ఫిబ్రవరి 2026 16 పేజీలు




# ప్రలోభాలు.. షురూ!

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నజర్

జిల్లాలో 5 లెక్కింపు కేంద్రాలు

ఫిర్యాదులకు అందుబాటులో టీ పోల్ యాప్

కలెక్టరేట్లో ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సెల్

జోరందుకున్న ప్రచారం

మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పాటు తాయిలాలు పంపిణీకి తయారవుతున్నారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపు తిప్పుకొని ఓట్లు వేసేలా విందు రాజకీయాలకు తెరలేపడంతోపాటు ప్రలోభాల పర్వాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీల పరిధిలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్రచారంలో పాల్గొన్న వారికి ఉదయం టిఫిన్ మొదలుకొని రాత్రి భోజనం వరకు అయ్యే ఖర్చులు అభ్యర్థులే భరిస్తున్నారు. అంతేకాకుండా ప్రచారం చేసినందుకు గాను కొంత మొత్తంలో కూలి కింద పైకాన్ని అందజేస్తున్నారు. అంతేకాకుండా ప్రచార సమయం ముగియ వస్తుండడంతో తాయిలాలు కూడా అందించేందుకు సిద్ధమవుతున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ఓటర్లను గుర్తిస్తూ తాయిలాలు పంపిణీకి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మహిళ ఓటర్లకు చీరలను పంపిణీ చేసేందుకు వివరాలు సేకరిస్తున్నారు. విందులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా కొంతమందికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే మద్యం పంపిణీ కొనసాగుతుండగా ఇక పోలింగ్కు ముందు రోజు

2వ పేజీలో...



2వ పేజీలో...

## మూకమామిడి ప్రాజెక్ట్ మహా అద్భుతం..

# కానీ నిరాదరణ!

పర్యవేక్షణ లోపంతో కళతప్పుతున్న ప్రకృతి సోయగాలు..

ఫోటో షూటింగ్ లకు అందమైన ప్రదేశం...

పార్క్ తయారితో పంచాయతీకి ఆదాయం...

ఆదాయ వనరుగా మారాల్సిన ప్రాజెక్ట్..

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది

ములకలపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలోని మూకమామిడి ప్రాజెక్ట్ ప్రాంతం అపారమైన సౌందర్యంతో పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉన్నప్పటికీ, అధికారుల నిరాదరణ కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు





2వ పేజీలో...

కీలక నేత హస్తగతం పై విస్తృత చర్చ

ఇల్లందు 23వ వార్డులో మారుతున్న సమీకరణాలు.

'కనకరాజు' వ్యూహానికి ప్రత్యర్థులు చిత్తేనా?

## కనకవర్షంలో కంకి

# విలవిల..

ఇల్లందు, ప్రభాతవార్త

ఇల్లందు మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో 23వ వార్డు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడ గెలుపు గుర్రాలు ఎవరనే దానికంటే, తెర వెనుక జరుగుతున్న రాజకీయ వలసలు, సమీకరణాలే చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా మూడు రంగుల నేత కనకరాజు కురిపిస్తున్న 'కనకవర్షం' ధాటికి

# ప్రలోభాలు షురూ!

## మొదటి పేజీ తరువాయి..

డబ్బులు సైతం పంపిణీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఒక ప్రణాళిక ప్రకారం విందు రాజకీయాలకు ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారులు నజర్ పెట్టారు. బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 11న పోలింగ్ జరుగుతుంది. 13న కౌంటింగ్ ప్రారంభమవుతుంది. ప్రతి టేబుల్ పై ఓట్ల లెక్కింపు ఎలా చేపడుతున్నారో పరిశీలించేందుకు సూక్ష్మ పరిశీలకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే ఫిర్యాదులు చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ అందుబాటులో ఉంచారు. ఈ సెల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఫిర్యాదులకు వెంటనే అధికార యంత్రాంగం స్పందించేలా చర్యలు తీసుకు న్నారు. అధికార యంత్రాంగం మూడు షిఫ్టులుగా విభజించి షిఫ్ట్ కు ఒక్కో ఉద్యోగి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్లో ఈ కేంద్రము 24 గంటలు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అంతేకాకుండా టీ పోల్ యాప్ ను కూడా ప్రవేశపెట్టారు. ఫిర్యాదులను ఈ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల కమిషన్ ఫిర్యాదులను స్వీకరించి జిల్లా స్థాయి అధికారులకు పంపించగా వెంటనే స్థానిక అధికారులు చర్యలు తీసుకుం టారు. కలెక్టరేట్లో ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు. ఫిర్యాదులను ఈ మొబైల్ నెంబరు కూడా తెలియపరచవచ్చు. ప్రచార గడు వు దగ్గర పడుతుండడంతో వివిధ పార్టీల అభ్య ర్థులంతా ప్రచార పర్వంలో మునిగి తేలుతు న్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో స్మార్ట్ ప్రచారం కూడా జరుగుతుంది. సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారాన్ని చేపట్టారు. ప్రసంగాలు, హామీలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. క్షణంలో ఓటర్ల దగ్గరకు సమాచారం చేరుతుంది. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లో నిత్యం పోస్టులు పెడుతూ ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించాలని కోరుతు న్నారు. ఈ పోస్టులు చేసేందుకు కొంతమందిని ప్రత్యేకంగా అభ్యర్థులు నియమించుకున్నారు.

# మూకమామిడి ప్రాజెక్ట్ మహా అద్భుతం.. కానీ నిరాదరణ!

## మొదటి పేజీ తరువాయి..

అడ్డాగా మారుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1975 సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మూకమామిడి ప్రాజెక్టు ను రూపకల్పన చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఆయన కలలకు శ్రీకారం చేస్తూ 1979 నాటికి పనులు పూర్తి చేసుకోని అన్ని హంగులతో రూపుదిద్దుకున్న మూకమామిడి ప్రాజెక్టు ను అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 1979 మార్చి 3వ తేదీన ప్రాజెక్టును ప్రారంభించారు. ఆనాటి నుంచి ప్రాజెక్టు అందాలు, ఆ ప్రాంతంలోని ప్రకృతి అందాలను తిలకించేందుకు నిత్యం వందలాది మంది పర్యాటకులు వచ్చి సెదతిరేవారు. అలాంటి ప్రాజెక్టు అధికారుల నిరాదరణకు గురై నేడు కళతప్పి వెలవెలబోతుంది.

### పార్క్ తయారీతో పంచాయతీకి ఆదాయం

ప్రాజెక్ట్ పరిధిలో కనీస సౌకర్యాలతో కూడిన పార్కులను ఏర్పాటు చేయగలిగితే, దాని ద్వారా మూకమామిడి పంచాయతీకి స్థిరమైన ఆదాయం లభి స్తుంది. టికెట్ ఆదాయం, నిర్వహణ రుసుములతో గ్రామాభివృద్ధికి నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంది.

### నిరాదరణతో పెరుగుతున్న సమస్యలు

ప్రస్తుతం ప్రాజెక్ట్ ప్రాంతం సరైన పర్యవేక్షణ లేకుండా వదిలేయబడింది. దీని కారణంగా, రాత్రి వేళల్లో మరియు జన సంచారం తక్కువగా ఉన్న సమయాల్లో ఇది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పక్కనే ఏకలవ్య పాఠశాల.. భద్రత ప్రశ్నార్థకం

ప్రాజెక్టుకు అతి సమీపంలోనే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) ఉండటం వలన, ఈ ప్రాంతంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి న అవసరం ఉంది. నిరాదరణ, అసాంఘిక కార్యకలాపాలు విద్యార్థుల భద్రత, మనోస్థైర్యంపై ప్రభావం చూపకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

### అభివృద్ధి చేస్తే మహా అద్భుతం..

ములకలపల్లి మండలంలోని మూకమామిడి ప్రాజెక్ట్ ప్రాంతం అపారమైన సౌందర్యంతో పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉన్నప్పటికీ, అధికారుల నిరాదరణ కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకానికి అనువైన అందమైన ప్రదేశంమూకమామిడి ప్రాజెక్ట్ పరిసరాలు సహజసిద్ధమైన అందాలతో నిండి ఉన్నాయి. ఇక్కడి ప్రకృతి దృశ్యాలు ఫోటో షూటింగ్‌లకు మరియు వినోదానికి ఎంతో అనువుగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు అందాలను చూడడానికి సుదూర ప్రాంతాలనుండి పర్యాటకులు వచ్చి సందడి చేస్తుంటారు. ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తే ఒక అద్భుత పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకొని, మండలంలోనే ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని ప్రజలు అభిప్రాయపడు తున్నారు. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, పాలకులు, జిల్లా యంత్రాంగం వెంటనే చొరవ చూపి. ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, అన్ని సౌకర్యాలు కల్పించి, పర్యవేక్షణను పటిష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కనకవర్షంలో కంకి విలవిల..

## మొదటి పేజీ తరువాయి..

ప్రత్యర్థులు బేజారవుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముక్కోణపు పోరు.. కానీ!ఈ వార్డులో ప్రధానంగా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, మరియు బిఎస్పి అభ్యర్థుల మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుండి స్టేషన్ బస్తీకి చెందిన అభ్యర్థి బరిలో ఉండగా, స్థానిక బలం కలిగిన బిఎస్పి అభ్యర్థి, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కమ్యూనిస్టు నేత తలపడుతున్నారు. బిజెపి, స్వతంత్రులు కూడా బరిలో ఉన్నప్పటికీ, అసలు పోరు మాత్రం పై ముగ్గురి మధ్యే అని స్పష్టమవుతోంది. కంకి సైతం హస్తగతం? ప్రస్తుతం వినిపిస్తున్న అత్యంత ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. నేత సైతం కనకరాజు వ్యూహాలకు లోబడిపోయారనే ప్రచారం. తనకున్న అంగబలం, అర్థబలంతో కనకరాజు ఇప్పటికే స్థానిక యువతను ఆకర్షించడమే కాకుండా, తన ప్రత్యర్థిగా ఉన్న అభ్యర్థిని (కంకి) సైతం తన దారిలోకి తెచ్చుకున్నట్లు (హస్తగతం) పట్టణంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇదే నిజమైతే, 23వ వార్డులో ఏకపక్ష విజయం ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి. నోట్ల ప్రభావం.. ఓటరు తీర్పే కీలకం..దశలవారీగా అభ్యర్థులను, ప్రధాన అనుచరులను తనవైపుకు తిప్పుకోవడంలో కనకరాజు సఫలమవుతున్నట్లు కనిపిస్తోంది. అయితే, ఈ 'కనకవర్షం' సామాన్య ఓటరుపై ఎంతవరకు ప్రభావం చూపుతుందనేది వేచి చూడాలి. ప్రత్యర్థులను కొనుగోలు చేసినంత సులభంగా ఓటర్లను మేనేజ్ చేయగలరా? లేదా ఓటరు చైతన్యం చూపిస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. "ప్రజాస్వామ్యంలో ఓటు అమ్ముడుపోతే పాలకుడు నిరంకుశుడవుతాడు.. కనకానికి లొంగే నేత ప్రజలకష్టానికి తోడుండలేదు."

# ఏసీబీకి చిక్కిన ఎఫ్డిసి డివిజనల్ మేనేజర్

**పరారిలో ఉన్న తిమింగలాన్ని పట్టుకున్న అధికారులు...**

**ఇక్కడ మాయమై వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఏరియా లో ప్రత్యేక్షం...**

**వివరాలు వెల్లడించిన ఏసీబీ డిఎస్పీ వై. రమేష్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

చేసిందంతా ఆమె.. అసలు ఈ వ్యవహారంలో కర్త.. కర్మ అన్ని ఆమె...రచించినవే అయినా కానీ ఆమెకు బదులు వేరొకరు బలయ్యారు. అసలు దోషిని పట్టుకుందామని ఏసిపి అధికా రులు పథకం పన్నితే ఆమె అనుచరులు రెడ్ హండెడ్గా దొరికిపోయారు. ముందే పసిగట్టారో ఏమో తెలియదు కానీ ఇలా జరుగుతుందని ఊహించి ఉంటారేమో అందుకే ఇక్కడి నుంచి ఊడయించారు. పరారీలో ఉన్న అవినీతి తిమింగలాన్ని ఎలాగైనా పట్టుకుందామని నెల రోజుల నుండి విశ్వప్రయత్నాలు చేస్తున్న ఏసీబీ అధికా రులకు ఎట్టకేలకు వారివలలో అధికారి చిక్కింది.

కొత్తగూడెం ఫారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మానేజర్ తాటి శ్రావణిని ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ టీమ్ విశాఖపట్నం లో అదుపులోకి తీసుకున్నారు. రూ 28 లక్షలు డిమాండ్ చేసి, రెంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపాలకృష్ణ ద్వారా 3.50లక్షలు తీసుకుంటున్న సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెంలో ఏసీబీ జనవరి 3 న పట్టుకున్నారు. టన్నుకు రూ 90 చొప్పున మొత్తం రూ 28 లక్షలు డిమాండ్ చేశారు. రెంజర్ ను ఏసీబీ హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుండి డివిజనల్ అధికా రిణి శ్రావణి పరారిలో ఉన్నారు. ఏసీబీ ఆమే పై నిఘా పెట్టి విశాఖపట్నం లో ఉన్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమే ముందస్తు బెయిల్ కు కూడా పెద్ద ఎత్తున ప్రయత్నిం చారు. శ్రావణిని శనివారం ఏసీబీ కోర్ట్ ముందు ప్రవేశ పెట్టనున్నారు. ఈ కేసు రాష్ట్ర స్థాయిలో అటవీ అభివృద్ధి సంస్థ లో సంచలనం సృష్టించింది. రాష్ట్ర బాస్ కార్యాలయం సమావేశం లో ఉండగా రెంజర్ రాజేందర్ ను ఏసీబీ అదుపులో తీసుకోవడం సంస్థ ను కుదిపేసింది.



### వివరాలు వెల్లడించిన ఏసీబీ డిఎస్పీ వై. రమేష్

ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, కొత్తగూడెం డివిజన్కు చెందిన జామాయిల్ తోటల హార్వెస్టింగ్ పనులకు సంబంధించి లంచం డిమాండ్ చేసిన కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కీలక అరెస్టులు చేశారు. ఫిర్యాదుదారునికి లబించిన టెండరు సంబంధించి, యూనిట్ నెం. 8 నుండి 15 వరకు మొత్తం 32,000 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనులకు గాను, ఒక్క టన్నుకు రూ.90 చొప్పున మొత్తం రూ.28,80,000/ లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు నమోదయ్యాయి. అందులో భాగంగా, పెనగడప గ్రామం శివార్లలోని 9వ యూనిట్కు సంబంధించిన 3,900 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనుల భవిష్యత్తు బిల్లుల ఆమోదం కోసం, టన్నుకు రూ.90/ చొప్పున మొత్తం రూ.3,51,000/ లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న సమయంలో, ప్లాంట్ మేనేజర్ రాజేందర్ , అతనికి సహకరించిన గోపాలకృష్ణ (సీతాయిగూడెం నివాసి)లను ఏసీబీ అధికారులు 03012026 నాడు రెడ్ హ్యాండెడ్గా అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డివిజనల్ మేనేజర్ తాటి శ్రీ శ్రావణి అప్పటినుంచి పరారీలో ఉండగా, నమ్మదగిన సమాచారం మేరకు విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ వద్ద వుండగా ఆమెను పట్టుకొని, ఈరోజు అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేయనైనది.

# మధిర నా ప్రాణం

మధిర, ప్రభాతవార్త

మధిర ప్రజల ఆశీస్సులతో శాసనసభకు వెళ్లిన తాను అనుక్షణం ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని, ప్రజలు ఈవిడత మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రాబోయే 50 ఏళ్ల కు అవసరమైన అభివృద్ధి ని చేసి చూపిస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన రోడ్ షో నిర్వహించారు. అశేష జనవాహిని హాజరైన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు కోలాటాలు లంబాడి నృత్యాలతో స్వాగతం పలికి ముందుకు సాగారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లలో ఆయన మాట్లాడుతూ మధిర ప్రాంతాన్ని రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు. మీరు గెలిపించి పంపిన సీఎల్పీ లీడర్ గా ప్రజల గొంతుకగా అసెంబ్లీలో పోరాడానన్నారు. రాష్ట్రంలో 10 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా తనను సొంత బిడ్డగా అక్కున చేర్చుకొని అసెంబ్లీకి ఈ ప్రజలు పంపారని మీ ప్రతినిధిగా రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చానని ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేశామన్నారు. అందుకే ప్రతి క్షణం ప్రతి నిమిషం రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని అన్నారు. మధిర అంటే తనకు ప్రాణమని అందుకే ఈ ప్రాంత చరిత్ర ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా అన్ని రకాలుగా అభివృద్ధి చేసి భావితరాలకు అందించాలనేది నా ఆకాంక్ష అన్నారు. గత పదేళ్ల కాలం టిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా మున్సిపాలిటీని అప్పగించారని ప్రస్తుతం మీ ఆశీర్వాదంతో డిప్యూటీ సీఎం గా ఉన్న తాను మధిర అభివృద్ధికి కృషి చేస్తున్నానని తనకు మద్దతుగా మీ ఓటును మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మధిర ప్రాంతం లో నివసిస్తున్న ప్రతి ఒక్క తల్లికి చెల్లికి ఇతర ప్రజలకు చెపుతున్నానని ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవలసిన లక్ష్యంతో తానున్నానని అందుకనుగుణంగా ప్రతిపాదనలు చేశానని తెలిపారు. మధిర ప్రాంతంలో నివసిస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్న ఆలోచన కలిగేలా తాను పనిచేస్తున్నానని, ఆ దిశగా అభివృద్ధి చేసి మీ చేతుల్లో పెడతానని అన్నారు. మున్సిపాలిటీలో అభ్యర్థులను ఆశీర్వదిస్తే మంచి పేరు తీసుకువచ్చేలా వారితో పని చేయిస్తానని భట్టి విక్రమార్క అన్నారు.

వర్తక వ్యాపార వర్గాలకు అండగా నిలిచేలా వ్యాపార విస్తరణకు ఉపాధి అవకాశాలు పెంపుకు అవసరమైన మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి అన్ని విధాలుగా తోడ్పాటున అందిస్తామన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామన్నాథ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మద్దతుగా నిలిచారని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి 116 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్లలో పనిచేస్తున్నామన్నారు. ఈ కూటమి గెలుపు ద్వారా రాష్ట్ర అభివృద్ధికి మార్గం ఏర్పడనున్నదని అన్నారు. ఈ కార్నర్ మీటింగ్లలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర పట్టణ మండల అధ్యక్షులు మిర్యాల రమణగుప్త సూరంశెట్టి కిషోర్ తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీలో పర్యటించిన ఐటిడిఎ పిఓ రాహుల్

**పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలన**

**మధ్యాహ్న భోజన వసతిలో రాజీ పడొద్దు**

అశ్వాపురం,ప్రభాతవార్త, పిబ్రవరి 07



అశ్వాపురం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాలైన తుమ్మల చెరువు,గొందిగూడెం గ్రామ పంచాయతీ లలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ పర్యటించారు.ఆ పంచాయితీ పరిధిలోగల బండ్ల సత్యం గుంపు,భీమవరం పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం లో ఎటువంటి అవకతవకలకు నాణ్యత లోపాలకు పాల్పడవద్దని సూచించారు. గొందిగూడెం గ్రామపంచాయతీ లోని బండ్ల సత్యం గుంపులో ఉన్న పాఠశాలకు అదనంగా మంజూరు అయిన రెండు తరగతి గదుల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి త్వరగా తరగతి గదుల నిర్మాణాలను ప్రారంభించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.అనంతరం భీమవరం జిపిఎస్ పాఠశాలను సందర్శించారు. 3,4,5 తరగతుల విద్యార్థులతో వారి పాఠ్యపుస్తకాలను చదివించి విద్యార్థులతో బోర్డుపై రాయించి విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం వర్కర్లతో మాట్లాడారు.క్రీడల పట్ల, విద్య పట్ల శ్రద్ధ కనపరచాలని,ఈ విభాగాల్లో రాణించేందుకు కఠోర శ్రమ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి, ప్రధానోపా ధ్యాయులు సర్వేశ్వర రావు,ఉపాధ్యాయులు రఘుబాబు గ్రామ పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ట్రాన్స్‌కో ఎస్ఈ చే అంబులెన్స్ ప్రారంభం

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడం కోసం సత్తుపల్లి డివిజన్‌లో విద్యుత్ అంబులెన్స్‌ను విద్యుత్ శాఖ ఎస్ఈ ఇ. శ్రీనివాసచారి



ప్రారంభించారు. శనివారం సత్తుపల్లి డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు 24 గంటల విద్యుత్ సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. 24గంటలు అందుబాటులో ఉంటూ అనుకోకుండా బ్రేక్ డౌన్ సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కోసం వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది త్వరితగతిని అందుబాటులోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిఈ ఎల్. రాములు, తల్లాడ ఏడిఈ ఎన్. సతీష్, ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ll మంది పంచాయితీ కార్యదర్శులకు షోకాజ్ నోటీస్‌లు

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

ఉపాధి హామి పథకంలో మంజురైన పనులను కూలీల చేత చేయించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబించిన 11 మంది పంచాయితీ కార్యదర్శులకు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు తల్లాడ ఎంపిడిఓ శ్రీధర్ రాజు షోకాజ్ నోటీస్‌లు జారీచేశారు. గ్రామపంచాయితీలకు మంజురైన పనులను త్వరితగతిన పూర్తి చేయకపోవడం, గ్రామాల్లో పనులు లేకున్నా పక్క గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించాల్సిన కార్యదర్శులు కొందరు పనులను నిర్లక్ష్యం చేస్తూండగా ఇటీవల ఎంపిడిఓ చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో కొంత మంది కార్యదర్శులు లక్ష్యాలను చేరుకోగా మరి కొంత మంది కార్యదర్శులు పార్ట్ టైం ఉద్యోగుల మాదిరిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రంగం బంజర, అంబేద్కర్ నగర్, మంగాపురం, రేజర్ల, పినపాక, లక్ష్మీపురం, గొల్లగూడెం, కొడవటిమెట్ట, మల్సూరు తండా, నూతనకల్ గ్రామపంచాయితీ కార్యదర్శులకు నోటీస్‌లు అందజేశారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఎంపిడిఓలకు కలెక్టర్ మెమోలు జారీచేయడంతో ఎంపిడిఓ సీరియస్‌గా పంచాయితీ కార్యదర్శులపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

## కుక్కల నిర్మూలనకు చర్యలు

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీలో విచ్చలవిడిగా కుక్కలు ప్రజలపై దాడులు



చేస్తున్నాయని వాటి నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు తెలిపారు. శనివారం సర్పంచ్‌గా ఎన్నికయ్యాక తొలిసారిగా పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించబోమని పెంపుడు కుక్కల విషయంలో యజమానులు తమ కుక్కలను బయటకు రాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించి ఆదుకోండి మహా ప్రభో.....

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు విన్నవించుకున్న ఈజీఎస్ ఆఫీస్ మెయింటెనెన్స్ అటెండర్లు

*కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

న్యాయమైన తమ సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలని తెలంగాణ రా ష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆఫీసులో పనిచే స్తున్న మెయింటెనెన్స్ అటెండర్లు శనివారం విన్నవించారు. ఆఫీస్ మెయిం టెనెన్స్ అటెండర్స్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి మార్కపూడి రాంబాబు ఆధ్వ ర్యంలో వారు కలిసి లిఖితపూర్వకంగా డిప్యూటీ సీఎంకు విన్నవించుకున్నారు. జీతాలు పెంచాలని, పెండింగ్ జీతాలనుచెల్లించాలని కోరారు. పని భారం తగ్గించా లని, ప్రతి నెల విధిగా వేతనాలను తమ ఎకౌంట్లో నేరుగా జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువు ల ధరలకు అనుగుణంగా జీతాలను పెంచి చెల్లించాలని కోరారు. గత తొమ్మిది నెలలుగా ఇచ్చే అరకొర జీతం కూడా చెల్లించకపోవడంతో అవస్థలు పడుతు న్నామని అటెండర్లు వాపోయారు. దీంతో ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అటెండర్ లకు అభయమిచ్చారు.






## అశ్వాపురం మండలంలో హత్య కేసు నమోదు

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:*

అశ్వాపురం గ్రామంలో చవిటి గూడెం కు చెందిన బాతిక విజయ్ మృతిపై శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో హత్య కేసు నమోదు అయినది. మృతుడి తల్లి సత్యవతి ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ ఐ రాజేష్ తెలిపిన వివరాలలో మృతుడి తల్లి బాతిక సత్యవతి రెండవ కుమారుడు బాతిక విజయ్ అను అతను గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిసై ఎటువంటి పనులు చేయకుండా ఖాళీగా తిరుగుతూ స్థానికులతో కుటుంబ సభ్యులతో గొడవలు పడుతూ ఉండేవాడని, ఫిబ్రవరి 6వ తారీకు సాయంత్రం 6:30 కు విజయ్ అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చి ఇంకా మద్యం తాగటానికి 300 రూపాయలు అడగగా తన తల్లిని అడగగా ఇవ్వల ేదనే కోపంతో ఆమెతో గొడవపడి కొట్టినాడని, పక్కనే ఉన్న తన పెద్ద కుమా రుడు అరుణ్ కుమార్ అమ్మను ఎందుకు కొడుతున్నావని విజయ్ తో గొడవ పడి కోపంతో దగ్గరలో ఉన్న మంచం కోడు తీసుకుని విజయ్ కుడికాలి పై ఎడమ కంటి రెప్ప పై భాగం లో కొట్టగా బలమైన రక్తగాయాలు అవ్వగా అశ్వాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి అక్కడ నుంచి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు అప్పటికే మృతి చెందారని చెప్పారని మృతుడి తల్లి పిర్యాదు మేరకు ఎస్సై రాజేష్ హత్యా నేరంగా కేసు నమోదు చేశారు. ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్ రావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యం

### ఎంఈఓ జి.వెంకట్

*కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమ వుతుందని ఎంఈఓ జి.వెంకట్ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కు వార్షిక పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లను గ్రామానికి చెందిన తిరుమల సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ చల్లా తిరుమల్ రావు వితరణగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాం క్షి ంచారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, నాయ కులు, గ్రామ పెద్దలు గాదే రాంబాబు, కోలా వెంకటేశ్వర్లు, గాదే పల్లి నరస య్య, రేగళ్ల శ్రీరామ్, చల్లా సాయి కుమార్, ఉపాధ్యాయులు



## వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధికారం ఉన్నప్పుడు పనులు చేయలేని వాళ్లు...

### ఇప్పుడు ఏం అభివృద్ధి చేస్తారు...

### ప్రతిపక్ష పార్టీలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూటి ప్రశ్న

*వైరా టౌన్ ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు నిమ్మ తోట శ్రావణి, 7 పణితి సైదులు, 9. కట్ల సంతోష్ 17 బత్తుల సుమతి. 18 గోరింట్ల శ్రీదేవి. 19. వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి చింత నిప్పు సులోచన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పీసీసీ కార్యదర్శి కట్ల రంగన్నతో కలిసి వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ కు అభ్యర్థులకు ప్రజలు అడుగడుగున జననీరాజనాలు పలికారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించే బాధ్యత మాది అని ప్రజలు నినాదాలు చేయడంతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివిధ వార్డులలోని ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. పనులు చేసే వారికి మాత్రమే ప్రజల నుండి ఇటువంటి మద్దతు ఉంటుందని ఎప్పుడు ప్రజలు అటువంటి వారి పక్కనే నిలుస్తారని అటువంటి వారిని కోరుకుంటారని ఆయన అన్నారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం మంత్రులు ప్రజలను పట్టించుకోలేదని అందుకే గడిల పాలనను బద్దలు కొట్టి ప్రజా పాలన తెచ్చుకున్నారని ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కోరిక మేరకు సామాన్య పేద మధ్యతరగతి వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు కళ్ళు తెరిచారని అధికారంలో ఉన్నప్పుడు కళ్ళు మూసుకుపోయి అహంకారంతో ప్రజలను పట్టించుకోని వాళ్ళు ఇవాళ ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పనులు చేయని వాళ్ళు ఇవాళ ఇన్చార్జిలుగా వచ్చి ఏం పనులు చేస్తారని. ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. మాజీ మంత్రి బాకీ కార్డు పేరుతో ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అటువంటి అబద్ధపు మాటలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని ప్రజలకు బాకీ ఉన్న మాట వాస్తవమని త్వరలోనే మిగిలిన పథకాలు కూడా అమలు చేస్తామని కానీ అధికారం లేనివాళ్లు ఐపి పెట్టి పోయిన వాళ్ళు దివాలా తీసిన వాళ్ళు వైరా మునిసిపాలిటీలో ఏమి అభివృద్ధి పనులు చేస్తారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, పండించిన వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశామని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే చూసి ఓర్వలేక తిరిగి అధికారం రాదని మనోవేదనతో కారు కూతలు కూస్తున్నారని. ఈనెల 13వ తేదీన వచ్చే ఎన్నికల ఫలితాలతో ఆ నోరు మూసుకోవాల్సి వస్తుందని ఫలితాల తర్వాత నాయకులు కంటికి కూడా కనపడరని ఆయన అన్నారు. నూటికి నూరు శాతం వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోల్ల గంగారావు. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూతకాని జైపాల్,. యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరా ఎస్ కే బీభా. వేముల రత్నాకర్, కట్ల నాగరాజు, చెరుకూరి కిరణ్, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఏఐ వర్క్ షాప్





**చర్ల ప్రభాతవార్త :** చర్ల మండల కేంద్రం లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం డిస్కవర్ ది పవర్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశం పై ఎనిమిది ,తొమ్మిది, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో హైదరాబాద్ లోని ప్రముఖ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ ఇంజనీర్ సురవరం కపిల్ పర్యవేక్షణ లో ఏఐ ఇంజనీర్స్ గీతా ఛార్మి, నయోనిక లు విద్యార్థులకు బోధించారు.. అలాగే కంప్యూటర్ ల్యాబ్ లో ఏఐని విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలో ప్రాక్టికల్ గా బోధించారు. అలాగే విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఏ ఐ సీనియర్ కపిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల చైర్మన్ డాక్టర్ డిఎన్ కుమార్, ప్రతిభ అభినందనీయులని, విద్యార్థులు విద్యతో పాటు పాఠశాల అందించే సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని,అలాగే ప్రపంచంతో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ ను ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు. వర్క్ షాప్ ను విజయవంతం గా నిర్వహించిన కపిల్ మరియు వారి టీమ్ కి పాఠశాల డైరెక్టర్ హరిచరణ్, పిన్సిపాల్ వర్మరాజు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహారావు, బోసుబాబు, ఉస్మాన్, క్రాంతి కుమార్,రాజా, సంగీత తదితర ఉపాధ్యాయులు వారికి సహకరించారు.

## ఘనంగా గురుదేవ్ పాఠశాల వార్షికోత్సవాలు



**చర్ల ప్రభాతవార్త :** చర్ల కేంద్రంలోని గురుదేవ్ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించబడే వార్షికోత్సవ కార్యక్రమాలలో మూడవ రోజైన శనివారం సి.ఐ రాజు వర్మ,ఎస్. ఐలు కేశవ, నర్సి రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ మాట్లాడుతూ... విద్యార్థులలో కేవలం ర్యాంకులునే కాక వాళ్ళల్లో ప్రతిభను గుర్తించి బయటకు తీసుకురావడం ఎంతో ముఖ్యమైనది అని, తల్లిదండ్రులు ఈ విషయంలో శ్రద్ధ చూపించాలని అన్నారు. చర్ల మండల ప్రాంతంలో కనీసం ఒక్కరైనా సివిల్స్ కు ప్రిపేర్ అవ్వాలని ఆ స్థాయికి ఎదగడం తన కోరిక అనే తెలియజేశారు. పిల్లలు , ఫోన్లు చూసే సమయాన్ని తగ్గించి పుస్తకాలు చదవడానికి ప్రోత్సహించాలని సందేశం ఇచ్చారు. అనంతరం వారిని ప్రధానోపాధ్యాయులు హెచ్ జి వి.ప్రసాద్ సన్మానించారు. అదేవిధంగా ప్రముఖుడు మురళి మాట్లాడుతూ... ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం కేవలం విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడమే కాకుండా ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య ఉన్నటువంటి చక్కని సాన్నిహిత్యాన్ని తెలియజేస్తుందని చెబుతూ చిన్నారులను అభినందించారు. 7.8.9 తరగతుల విద్యార్థిని విద్యార్థులు 50కి పైగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల చేత ఆహా అనిపించారు . అలాగే చిన్నారుల కూచిపూడి,భరతనాట్యనృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చిన్నారులను అభినందించిన తల్లిదండ్రులందరికీ ప్రధానోపాధ్యాయులు పేరుపేరునా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రత్యేక డీఎస్సిని ప్రకటించాలని టి ఎస్ టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షుడు కారం సర్వేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట ఆశ్రమ బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారుఈ సందర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న డిప్యూటీ డి ఈ ఓ పోస్టుకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో భర్తీ చేయడం ద్వారా గిరిజన విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్కావెంజర్ నియామకానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్తో పాటు పదోన్నతులు చేపట్టాలని భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి దేవత తిరిగి గుట్టకు వెళ్ళుటతో జాతర ముగింపు

**- శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న అశేష భక్త జనం**

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలం ఛత్తీస్గడ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో మినీ మేడారంగా పిలవబడుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు అనేకమంది భక్తులు తరలివచ్చి దేవతలను దర్శించుకున్నారు జాతర చివరి రోజున శనివారం తల్లి దేవత గద్దెల నుండి తిరిగి గుట్టకు వెళ్లడంతో జాతర ముగిసింది ఈ నెల మూడవ తేదీ నుండి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవంగా జరిగింది సమీప ప్రాంతాల నుండి కాకుండా సరిహద్దునున్న చత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రాల నుండి కూడా అనేకమంది భక్తులు మారాయిగూడెం గ్రామం తరలివచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు శనివారం తల్లి దేవత తిరిగి గుట్టకు వెళ్ళింది దేవర బాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మలు నిర్వహించారు.

**- జాతర విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు**

మారాయిగూడెం గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జాతర నిర్వాహక కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు వేలాదిమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారని దినదినం అభివృద్ధి చెందుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మల దేవాలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.




## కార్మిక కర్షక ఐక్యతను చాటే సార్వత్రిక సమ్మె...

- సిఐటియు జిల్లా నాయకులు ఎర్రం శెట్టి వెంకట్రామారావు
- అధికారులకు సమ్మె నోటీసులు అందిస్తున్న స్కీం వర్కర్లు

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:



కార్మిక కర్షక హక్కులను ఏకకాలంలో కాలరాస్తున్న మోడీ సర్కార్ కి బుద్ధి చెప్పేందుకు ఈనెల 12వ తేదీన సార్వత్రిక సమ్మెతో కార్మిక కర్షక ఐక్యత తెలియబోతుందని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎర్రం శెట్టి వెంకటరామారావు స్పష్టం చేశారు. 12 తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె నేపథ్యంలో పలువురు అధికారులకు ఆశ అంగనవాడి మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులను అందించారు. ఈ సందర్భంగా ఎర్రంశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు పనిచేసే చోట రక్షణ చేసే పనికి భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి మోడీ అధికారం చేపట్టినాక ఒక్కొక్కటిగా కార్మిక కర్షక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి ఆ స్థానంలో నూతన పథకాన్ని తీసుకువస్తూ వ్యవసాయ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించి కార్మిక కోడ్ పేరుతో హక్కులను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని స్థానాన 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్రలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని 12 గంటల పని విధానం అమలు అయితే కార్మికులు కుటుంబాలకు సైతం పూర్తిగా దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అంతేకాకుండా యజమానిని ప్రశ్నించే యూనియన్లను రద్దు చేసే కుట్రలు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయని ఇటువంటి చర్యలతో కార్మికులకు ఏ కష్టం వచ్చినా అడిగి దిక్కే లేకుండా పోతుందని ఎర్రం శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కర్షక సమస్యల పరిష్కారం కోసం 12 తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు వ్యవసాయ కార్మికులు చిన్న సన్నకారు రైతులు సామాన్య ప్రజలు సైతం పాల్గొని మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 12 తారీకు ఉదయం జరిగే కార్మిక మహా ప్రదర్శనలో ప్రతి కార్మికుడు యూనియన్ జండా బ్యానర్ తో ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు లలిత నాగమణి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి పరీక్షా శిబిరం

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆల్ పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలో క్యాటరాక్ట్ కలిగినటువంటి వారిని వారి సొంత వాహనాలలో వరంగల్ తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేసి ఉచిత రవాణా సౌకర్యం వసతి సౌకర్యం కల్పిస్తారని, ఉచితంగా మందులు కూడా ఇస్తారని, ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి వారి వాహనాలలోనే తీసుకువచ్చి ఆఫీసు వద్ద దించుతారని తెలియజేశారు. పరీక్షలకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు ని తీసుకొని రావలసిందిగా కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్,కోశాధికారి డి.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు,టి శివప్రసాద్, గొ ర్సా మురళీకృష్ణ,విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, పంపన సత్యనారాయణ మాదిరెడ్డి,రామ్మోహనరావు, నాలం సత్యనారాయణ, ఎం కొండలరావు, వి రాంబాబు, చుక్కా రాంబాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిగరెట్ బారిన పడుతున్న యువత.

**ప్రమాదమని తెలిసిన మానలేని వ్యసనం..**

**ధూమపానానికి బానిసలు అవుతున్న యువత.**

**.మద్యం..జూదం కంటే ప్రమాదం.**

**అలవాటైతే మానుకోవడం కష్టమే..**

ఏన్కూరు,ఫిబ్రవరి07, ప్రభాతవార్త :

ధూమపానం ప్రాణాలు తీస్తుందని తెలిసిన ఆ వ్యసనం బారిన పడినవారు బయట పడలేకపోతున్నారు.ఈ మధ్యకాలంలో పొగ తాగడం ఫ్యాషన్ గా మారింది.పొగతాగడం ప్రాణాంతకం అని తెలిసినా..ఒక్కసారి ఆ మహమ్మారి బారికి అలవాటు పడి తే మానలేకపోతున్నారు.మద్యం కంటే పొగతాగటం ప్రమాదం అని చెప్పిన పెడచెవిన పెడుతున్నారు.ధూమపానానికి దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్న..ఒకటి..రెండు రోజులు మానుకొని తిరిగి కొనసాగిస్తున్నారు.గుండె సంబంధించిన వ్యాధులు ఉన్నవారు సైతం తాత్కాలిక విరమణ చేస్తూ తిరిగి ఈ మహమ్మారికి బానిసలుగా మారుతున్నారు.ఒక్కసారి పొగతాగడం అలవాటైతే మానడం మన చేతుల్లో ఉండదు.సిగరెట్ తాగడం మొదలు పెట్టేటప్పుడు ఆలోచించాలి.పొగ తాగని వారు దున్నపోతై పుడతాడు అనే మాట విని..మన అభిమాని కాలుస్తున్నాడు అని..ఏదో సమస్య వచ్చిందని..ధూమపానం మొదలు పెట్టామా ఇక అంతే సంగతులు.ఆ తర్వాత మనం వద్దనుకున్న కుదరదు.ధూమపానం ఎంత ప్రమాదమో అలవాటు చేసుకున్నవారు ఎటువంటి అనారోగ్యాలు బారిన పడతారో..పొగతాగే ప్రతి ఒక్కరికి తెలుసు.మద్యం వంటి వాటిని కూడా దూరంగా పెట్టగలుగుతున్నాము.కానీ సిగరెట్ ను కాదను కోలేక పోతున్నామంటూ..సన్నిహితుల వద్ద వాపోతున్నారు.అంతర్గత ఆందోళన ఉన్నవారు..మగవారు సిగరెట్..బీడీలుతాగుతూ సుఖం పొందుతూ ఉంటారు.ఇది మగవారికే పరిమితం కాదు పొగతాగడానికి అలవాటు పడిన మహిళలు..కౌమర దశలో ఉన్న పిల్లలు కూడా ఇదే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయాన్ని సర్వేలు కూడా నిర్ధారిస్తున్నాయి.

**మానసిక స్థితిపై ధూమపాన ప్రభావం :**

ధూమపానం బారిన పడిన వారి మానసిక స్థితిపై ధూమపాన వ్యతిరేక పోరా టపునరుద్ధరణ అంతర్జాతీయ కమిషన్ గత ఏడాది సర్వే నిర్వహించింది.సం స్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం..ప్రపంచ బ్యాంకు తదితర సంస్థల గణాం కాల ప్రకారం..భారత దేశంలో దాదాపు 25 కోట్ల మంది16 సంవత్సరాల నుం చి 65 ఏళ్ల మధ్య వయసు వారు ధూమపానానికి బానిసలయ్యారు..వీరిలో మహిళలు నాలుగు శాతం ఉన్నారు.ఈ అలవాటుతో నోటికి క్యాన్సర్ వంటి వ్యాధులతో ఏడాదిలో దాదాపు ఐదు లక్షలకు పైగా మృతి చెందుతున్నారు. ధూమపాన ప్రియుల్లో 37 శాతం..మంది అలవాటు మానుకోవాలని ఆశిస్తు న్నా వారి వల్ల కావడం లేదని..కేవలం 5 శాతం కంటే తక్కువ మంది మాత్ర మే ఆపని చేయగలుగుతున్నారు.ఈ వ్యసనాన్ని వదిలించుకునే వారి సంఖ్య మిగతా దేశాల వారితో పోలిస్తే భారత్ లో చాలా తక్కువ.కౌమర ఉన్నవారు వీటి బారిన దశలో బయటపడలేకపోతున్నారు.

**దేహం పై శాశ్వత ప్రభావాలు :**

ధూమపానం అలవాటుతో దేహం పై శాశ్వత ప్రభావాలను గుర్తించలేకపోతు న్నారు.తల నుంచి కాలు..వేలు చివర వరకు ప్రభావితమవుతాయి.మొదట గా చెవి..ముక్కు..గొంతు.. వంటి భాగాలు తమ స్వశక్తిని కోల్పోతాయి.దీంతో ఆభాగాలలో నికోటిన్ వచ్చే వ్యర్థాలు పేరుకుపోయి ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. సిగరెట్ తాగే వారి చర్మంతో పాటు..ఊపిరితులు..ఆ తరువాత గుండె దెబ్బ తినడం ప్రారంభమవుతాయి.రక్త ప్రసరణ క్రియ తగ్గిపోయి హార్ట్ ఎటాక్ కు దారితీస్తుంది.ఎముకలు బలహీన పడి పోయి తొందరగా దెబ్బతింటాయి.ఎక్కువ కాలం సిగరెట్ తాగేవారు పొట్ట క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంటుం ది.అదే పనిగా తాగడం వల్ల చేతులు వనకడం.చిరాకు వస్తాయి.లేని మను షులు కనబడటం..లేని మాటలు వినబడటం..ఎక్కడో ఉన్నామనే భ్రమలో ఉండటం సమస్యలు కనబడతాయి. ప్రమాదకరం అని తెలిసి :నికోటిన్ అనే మనిషి మరణానికి ముఖ్య కారణం.సిగరెట్.. బీడీ..చుట్ట..గంజాయి..తంబాకు..గుట్కా..జరదా పాను..తీసుకోవడం వల్ల శరీరానికి పొగాకును అందిస్తాము.ఇవన్నీ నికోటిన్ అనే పదార్థాన్ని మన అవయవాలకు అందించాలనే లక్ష్యంగా పనిచేస్తాయి..ప్రమాదమని తెలిసిన చాలా మంది ఈవ్య సనం భారిన పడుతుంటారు..కారణం నికోటిన్ శరీరానికి ఉత్తేజం కలిగిస్తుం ది.ఉదాహరణకు ఒక సిగరెట్ తాగితే దాని ద్వారా ఎక్యూట్..క్రానిక్ ప్రభావా లు శరీరంపై చూపుతాయి.ఎక్యూట్ తో పని మీద ఏకకాలంలో శ్రద్ధ..ఆసక్తి రెండు పెరుగుతాయి.ఆకలిని తగ్గిస్తుంది..అరగంటలో చేసే పని 20 నిమిషా ల్లో చేయగలుగుతాం.ఈ ప్రభావాలు 30 నుంచి..40 నిమిషాల వరకు శరీరం పై ఉంటాయి.నికోటిన్ రక్తములో చేరిన తరువాత హృదయం నుంచి జరిగే రక్త ప్రసరణ మెదడుకు చేరుతుంది.మెదడులోని న్యూక్లియర్ సెంటర్ ను ఇది ప్రభావితం చేస్తుంది.దీంతో మళ్లీమళ్లీ సిగరెట్ తాగాలనే కోరిక పెరుగుతుంది.

**వ్యాయామమే మందు :**

ఎటువంటి వ్యసనాన్ని అయినా దూరం చేసే శక్తి ఒక వ్యాయామానికే ఉంటుంది.వ్యాయామంతో మెదడులో సంతోషంతో ముడిపడే డోపా మైన్..సెరోటోనిన్..ఎండార్ఫిన్ వంటి న్యూరో ట్రాన్స్ మీటర్ల స్థాయి పెరుగుతుంది. ధూమపానం తరహాలో ఇవి శరీరములో ఉత్సుకతను కలిగిస్తాయి.వ్యాయామాలతో వీటి స్థాయి పెరిగి..పొగ తాగాలన్న కోరిక తగ్గిపోతుందని నిపుణులు తెలుపుతున్నారు.నికోటిన్ రేప్లేస్ మెంట్ థెరపీ ద్వారా ధూమపానం మానవేసే అవకాశం ఉంటుంది.నికోటిన్ గమ్స్ మద్య ము..జూదానికి బానిసలైన వారిని దూరం పెట్టినంతగా సమాజం పొగ త్రాగే వారిని పెట్టదు.పొగతాగే వా రి పట్ల కుటుంబ సభ్యులు పెద్దగా ఆందోళన వ్యక్తం చేయరు.ఈ అలవాటువ్యసనముగా మారడానికి ఇది కూడా మరో కారణం.జేబులో పట్టేంత సైజు లో అందుబాటులో ఉండటం..ఫ్యాషన్ తో ప్రారంభమై చివరకు అవసరం లే కపోయినా చాలామంది అదేపనిగా తాగుతుంటారు.సరదాగా ప్రారంభమైన ఈ వ్యసనం శరీరాన్ని రోగగ్రస్తంగా మార్చి చివరకు ప్రాణాలు తీస్తుందన్న ని జాన్ని గ్రహించలేకపోతున్నారు.



## నిరుపేద యువకుడికి దుస్తులు వితరణ

సారపాక ప్రభాతవార్త :

సుకుమా జిల్లా కుంట మండలం జగ్గారం గ్రామం కు చెందిన కార్తమ్ రవి భద్రాచలం సారపాక పరిసర ప్రాంతాల్లో పనిచేసుకుంటూ ఏ రోజు కా రోజు కూలి డబ్బులతో భార్య, నలుగురు చిన్నచిన్న ఆడపిల్లల గల తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపుకుంటూ ఉండగా, గత నెల కొత్తగూడెం పనికై టూ వీలర్ మీద ప్రయాణిస్తుండగా అనుకోకుండా యాక్సిడెంట్ జరిగి తన ఎడమ చేయి భుజం దగ్గర విరిగిపోవడం వలన, అప్పటినుండి ఏ పని లేక, తన కుటుంబాన్ని పోషించడం ఎంతో కష్టమవుతుందని, తన చేయి విరగడం వలన ఎవరు పనికి రానివ్వడం లేదని, కనీసం పనికి వేసుకోవడానికి కూడా కనీసం బట్టలు లేవని తనకు ఒక జత మాత్రమే బట్టలు ఉన్నాయని, ఒకటి రెండు ఉన్నా అవి పూర్తిగా చిరిగిపోయి ఉన్నాయని వాటిని ఇంటి దగ్గర మాత్రమే వేసుకుంటానని, బయటికి వచ్చేటప్పుడు ఈ ఒక్క జతతోనే ప్రతిసారి ఇక్కడ పని వెతుక్కోవడానికి వస్తున్నానని గత వారం రోజుల క్రితం టీ తాగుతూ టీ ట్రైబ్స్ దగ్గర తెలియజేయగా, తనకు ఏదో ఒకటి మంచి చేయాలని ఆలోచనతో శనివారం రోజున టీ ట్రైబ్స్ అధినేత యడారి శివరామకృష్ణ ఆధ్వర్యంలో గార్లపాటి సుధాకర్ లు జగ్గారం నుండి కార్తమ్ రవిని పిలిపించి శివరామకృష్ణ తండ్రి యడారి సీతారాములు జ్ఞాపకార్థం నాలుగు జతల బట్టలను వితరణ గా అందిం చారు.రవి మారాయి గూడెం వరకు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ అక్కడినుండి బండ్ల ను లిఫ్ట్ అడుగుతూ ఇక్కడికి వచ్చానని తెలుపగా, వెంటనే మంచి మనసుతో స్పందించి బనాత







రాజ, గార్లపాటి సుధాకర్ లు తనకు వెళ్లడానికి చార్జీలు, పిల్లలకు తినుబండారాల నిమిత్తం 500 రూపాయలను అందజేసి వారి మంచితనాన్ని చాటుకున్నారు, ప్రతి ఒక్కరు ఆలోచించి ఇంతటి దయనీయ పరిస్థితుల్లో ఉండే వారికి ఎవరికైనా తమవంతుగా కనీసం ఏదో ఒక చిరు సహాయం చేయగలరని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 9 తేది నుండి 13 వ తేదిన ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటించే వరకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు హోంగార్డులు మరియు ఎస్పీఓలకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ పరిధిలోఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

## ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: జడ్పీ సీఈఓ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఘనంగా శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్



స్కూల్ 31 వ వార్షికోత్సవంప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెడ్పీ సీఈఓ దీక్ష రైనా అన్నారు.శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల 31వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా జెడ్పీ సీఈఓ దీక్ష రైనా ,స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన దీక్ష రైనా మాట్లాడుతూ......ఉత్తమ విద్య విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ మాట్లాడుతూ.. శిశీది 20242025 సంవత్సరంలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించామని ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమైయేలా వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని అన్నారు.కార్యక్రమంలో ఏ.ఎ.ఓ కుమారస్వామి , ఓ. కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.



# 12న జరిగే సమ్మెలో బీఎంఎస్ పాల్గొనవద్దు...

## - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ పిలుపు



కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:
భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 2026 ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వబోమని, ఆ సమ్మెలో పాల్గొనబోమని స్పష్టంగా ప్రకటించింది. రాజకీయ ఉద్దేశ్యాలతో కొన్ని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునివ్వడంతో, బిఎంఎస్ ఈ నిర్ణయం తీసుకుంది. ఒడిశా రాష్ట్రం పూరీలో జరుగుతున్న బిఎంఎస్21వ త్రైవార్షిక మహాసభ సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో ఏబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, రామగుండం1 ఏరియా కార్యదర్శి సాయి వేణి సతీష్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. నాలుగు కార్మిక కోడ్‌లను బిఎంఎస్ సూత్రప్రాయంగా స్వాగతిస్తున్నదని, ముఖ్యంగా వేతన కోడ్, సామాజిక భద్రతా కోడ్‌లు కార్మిక హితాన్ని దృష్టిలో ఉంచుకున్న చారిత్రాత్మక సంస్కరణలని బిఎంఎస్ పేర్కొంది. మిగిలిన రెండు కోడ్‌లలోని కొన్ని నిబంధనలపై మాత్రమే అభ్యంతరాలు ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ అంశాలపై నవంబర్ 13 , 21 తేదీలలో కేంద్ర కార్మిక మంత్రితో జరిగిన సమావేశాల్లో బీఎంఎస్ తన అభిప్రాయాలను వెల్లడించగా, వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన కార్మిక నియమావళి నోటిఫికేషన్‌లను బీఎంఎస్ స్వాగతిస్తోంది. కార్మిక అనుకూల విధానాలకు మద్దతు ఇస్తూనే, రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు దూరంగా ఉండాలనే తన స్పష్టమైన వైఖరితో, ఫిబ్రవరి 12, 2026న జరగనున్న ఏ సమ్మెలోనూ బీఎంఎస్ పాల్గొనదని మరోసారి ప్రకటించింది.




# ఏరియాలో లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ పర్యటన...

## - జీఎం కార్యాలయంలో సన్మానం...

రుద్రంపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉన్న పర్సనల్ డిపార్ట్మెంట్ కు నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీ నాగ శేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ ఏజీఎం జివి మోహన్ రావు శాలువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్ఈఓ మాట్లాడుతూ... కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలకు నూతనంగా వారు ఎల్వియుగా బాధ్యతలు స్వీకరించారని అందులో భాగంగా శనివారం కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ సందర్శించడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఎజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలోని వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ వివరాలను, పర్మనెంట్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంతో పాటు ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు డివైపిఎం జె. హరీష్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతిన్ హుస్సేన్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మిషన్ పదవ తరగతి పోస్టర్‌ను ఆవిష్కరణ

## - పాల్గొన జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ పదవ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. మన జిల్లాలోని 111 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండవ స్థానానికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సైదేశ్వర రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీహరిరావు, మేనేజర్ ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ జగదీష్, సంబంధిత సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు వేడెక్కుతున్నాయి

## - 60 డివిజన్లకు 806 నామినేషన్లు - 234 ఉపసంహరణలు - 354 మంది బరిలో



పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రోజురోజుకు రాజకీయ ఉత్కంఠను రేపుతున్నాయి.మొత్తం 60 డివిజన్లకు గాను 806 మంది కార్పొరేటర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా,పరిశీలన అనంతరం 234 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.దీంతో ప్రస్తుతం 354 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచి పోటీని మరింత ఆసక్తికరంగా మార్చారు.ప్రతి డివిజన్‌లో సగటున పదిమంది అభ్యర్థులు పోటీ పడుతున్న నేపథ్యంలో ఓటర్లకు ఎంపిక ప్రక్రియ సవాలుగా మారనుంది.అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులతో పాటు గణనీయ సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలో ఉండటం ఎన్నికల సమీకరణాలను మరింత క్లిష్టంగా మారుస్తోంది.అభ్యర్థుల వెనుక ఎవరి మద్దతు ఉందనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతుండగా,కొంతమంది డివిజన్లలో బహుముఖ పోటీ నెలకొంది.ప్రజా సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న అభ్యర్థులను ఎన్నుకోవాలనే దానిపై ఓటర్లు చర్చించుకుంటున్నప్పటికీ,ఎన్నికల్లో ధన ప్రభావం ఎంతవరకు ఉంటుందనే అంశం కూడా స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ నెల 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేసి ఇంటింటికీ చేరుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.ఇక పాల్వంచ పట్టణంలో పరిస్థితి మరింత ఆసక్తికరంగా కనిపిస్తోంది.కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పాల్వంచకు కేటాయించిన 27 డివిజన్లలోనే సుమారు 170 నామినేషన్లు దాఖలవడం పోటీ తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది.గత 27 సంవత్సరాల తరువాత తొలిసారిగా కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మేయర్ పదవిపై కూడా పలువురు నేతలు ఆశలు పెట్టుకోవడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.ఈ ఎన్నికల ఫలితాలు కొత్తగూడెం,పాల్వంచ ప్రాంతాల అభివృద్ధి దిశను నిర్ణయించనున్నాయా అనే ప్రశ్నకు సమాధానం త్వరలోనే తెలియనుండగా,ప్రస్తుతం మొత్తం జిల్లాలో ఎన్నికల సందడి నెలకొంది.

# మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ...

## - బావోజి తండాలో పలు సేవ కార్యక్రమాలు...

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:
లక్ష్మీదేవిపల్లి మండలం బావోజి తండ గ్రామపంచాయతీ పరిధిలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బాబోజి తండ గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలోకొంగర పురుషోత్తం రావు, రామచంద్రరావు కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ.1.50 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి కేంద్రం నిర్మాణం చేయబడింది. అదే విధంగా మునియా తండా, సూర్య తండా అంగన్వాడి కేంద్రాలకు రూ.1 లక్ష వ్యయంతో పునర్నిర్మాణం చేసారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా చేతన ఫౌండేషన్ సహకారంతో నిరుపేద గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెలినా, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, పాల్వంచ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి, సెక్టర్ సూపర్వైజర్ శారద, సర్పంచ్ హాతి రాం, ఉపసర్పంచ్ చందురాణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి, రాణి, అంగన్వాడి టీచర్, గ్రామ పెద్దలు సారయ్య, సమ్మయ్య, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గుండెపుడి గ్రామాన్ని సందర్శించిన డిప్యూటీ సీఈఓ చంద్రశేఖర్

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:
మండల పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కోసం ఏర్పాటు చేస్తున్న నర్సరీలో పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలు పనులు చేసేందుకు అవసరమైన పారలు, గడ్డపారలు, తట్టలు వంటి పనిముట్లను కూలీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా అరుణ, ఉపసర్పంచ్ బాదావత్ నరేష్, ఎంపీడీవో అజయ్, ఎంపీఓ తులసీరామ్, సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, ఈజీఎస్ ఏపీవో రామారావు, పంచాయతీ కార్యదర్శి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## సార్వత్రిక విద్యకు దూరంగా బడ్జెట్ కేటాయింపులు: టిఎస్ యుటిఎఫ్



**బోనకల్, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు సార్వత్రిక విద్యా సాధన లక్ష్యానికి దూరంగా ఉన్నాయని శనివారం నాడు పెద్దబీరవల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ,జిల్లా అధ్యక్షులు ఎస్కే. రంజాన్ అన్నారు. గత సంవత్సరం 1,28,650 కోట్లు కెటాయించగా ఈ సంవత్సరం 1,39,289 కోట్లు కేటాయించారు. అంకెల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ మొత్తం బడ్జెట్ దామాషాలో తక్కువగానే ఉంటుంది. పెరిగిన ధరలతో పోలిస్తే మధ్యాహ్నం భోజనం, సమగ్ర శిక్షకు కెటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. జాతీయ విద్యా కమీషన్ సిఫారసు చేసిన విధంగా బడ్జెట్లో 10 , జిడిపిలో 6 కేటాయింపుకు అందనంత దూరంలో ప్రస్తుత కేటాయింపులు ఉన్నాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు పెంచాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

**- ఉద్యోగులకు దక్కని ఊరట**

కేంద్ర బడ్జెట్ లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెరుగుతుందని ఆశించిన ఉద్యోగులకు ఊరట లభించలేదు. గత సంవత్సరం తీసుకువచ్చిన ఆదాయపన్ను చట్టం ప్రకారమే పన్ను స్లాబులు ఉంటాయని , కొత్త విధానాన్ని ప్రోత్సహించడానికే కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతోందని టిఎస్ యుటిఎఫ్ నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలనారు . ఈ విలేకరుల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, బోనకల్ మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల కోశాధికారి పి .నరసింహారావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రసింహ, ఎన్ వెంకటేశ్వర్లు కె.సురేష్ , విద్యాసాగర్, కొణిజర్ల మండల నాయకులు మాదాల ప్రసాద్, ఆలస్యం.పుల్లారావు, వీరస్వామి, వైరా మండల నాయకులు సుధాకర్, రామకృష్ణ చింతకాని మండల నాయకులు యు.నాగేశ్వ రావుతదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ తహసిల్దార్ కార్యాలయంలో ట్రైనీ డీటీగా బాధ్యతలు చేపట్టిన సంధ్య

**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో ట్రైనీ డీటీ మరియు ట్రైనీ తహసిల్దారుగా నియమితులైన సంధ్య శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పరిచయ సమావేశం నిర్వహించి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని సంధ్య పేర్కొన్నారు.బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముదిగొండ మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన కొండపల్లి శ్రీదేవి



**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండల ఎంపీడీవోగా కొండపల్లి శ్రీదేవి శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో పరిచయ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పనిచేస్తానని, గ్రామాభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆమె తెలిపారు.బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయవంతంగా ముగిసిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి క్రీడలు

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 7(ప్రభాతవార్త):**

ఖమ్మం నియోజకవర్గ స్థాయి సీఎం కప్ ఆటలపోటీలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. సర్దార్ పటేల్ స్టేడియంలో మండల విద్యాశాఖ అధికారిని శైలజ లక్ష్మి ౖ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా డివైస్ ఎస్ ఓ సునీల్ రెడ్డి శాప్ అథ్లెటిక్స్ కోచ్ గౌస్,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి రామారావు శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. కాగా ఆదివారం ముగింపు ఉత్సవాల్లో ఎంఈఓ శైలజ లక్షి ౖ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ద్వారా ఆటలను ప్రోత్సహించి క్రీడా రత్నాలను ప్రపంచానికి పరిచయం



చేస్తున్నదనీ గ్రామాలలోని యువతీ యువకులు అందరూ ఈ అవకాశం ఉపయోగించుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. విజేతులైన క్రీడాకారులకు డివైస్ఓ సునీల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారిని శైలజలక్ష్మి, రాములు, శాప్ అథ్లెటిక్స్ కోచ్ గౌస్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ యాస రామారావ్ సీఎం కప్ జిల్లా కోఆర్డినేటర్ ఆదర్శ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## అంగరంగ వైభవంగా "హార్వెస్ట్" విద్యాసంస్థల వేదికలు

- మారుతున్న ప్రపంచం కోసం విద్యావ్యవస్థలను బలోపేతం చేయాలి: జాన్ ఓస్పానియా
- దార్శనిక విద్యను అందించడం "హార్వెస్ట్" అభిమతం
- కరస్పాండెంట్ రవిమారుత్
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



హార్వెస్ట్ విద్యా సంస్థల 24వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, సిడ్నీ, (ఆస్ట్రేలియా) జాన్ ఓస్నీ ముఖ్య అతిదులుగా విచ్చేయగా, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వై. నాగమణి , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జాన్ ఓస్నీ (ఆస్ట్రేలియా) మాట్లాడుతూ "నేటి విద్య ఇక తరగతి గదులకు లేదా సరిహద్దులకు పరిమితం కాదు, ఇది ఒక ప్రపంచ ఉమ్మడి బాధ్యత" అని, విద్య అభ్యాసకులను మాత్రమే కాకుండా వేగంగా మారుతున్న ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలు, విలువలు అనుకూలతలతో శక్తివంతం చేయడం అవసరమని, విద్యావ్యవస్థలు దేశాలలో సహకరించినపుడు సాంస్కృతిక అవగాహన, విద్యాపరమైన నైపుణ్యం మరియు స్థిరమైన అభివృద్ధికి మార్గాలను సృష్టిస్తాయి అని అన్నారు. "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ.. నేటి ప్రపంచంలో విద్యార్థి కేంద్రీకృత దార్శనిక విద్య చాలా అవసరం. ఎందుకంటే ప్రతి విద్యార్థి ఒకేలా ఉండడు. ఒకరికి సంగీతం అంటే ఇష్టం, ఇంకొకరికి గణితం, మరొకరికి క్రీడలు, ఇంకొకరికి సేవాభావం. ఈ ప్రతిభలను గుర్తించి వాటిని వికసింపజేయడమే విద్య యొక్క దార్శనిక లక్ష్యం అన్నారు. అనంతరం చైర్మన్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల కనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. వార్షికోత్సవ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరితంగా సాగాయి. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, హార్వెస్ట్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమైన డయాలసిస్ సేవలు



**మధిర ప్రభాతవార్త :**

మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన దీదిదీది కిడ్నీ కేర్ డయాలసిస్ కేంద్రంలో సేవలు నేడు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభంతో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమానికి మెడికల్ సూపరింటెండెంట్ కె. అనిల్ కుమార్ డా. మల్లికార్జున్ రావు (లీదీ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్రా కే. రాఘవేంద్ర రావు, డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జ్ కే. వంశీ, రీజినల్ మేనేజర్ డి. శ్రీనివాస్ రావుతో పాటు ఆసుపత్రి వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభం వల్ల మధిర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సమయానుకూలంగా, విశ్వసనీయమైన వైద్య సేవలు అందనున్నాయని అధికారులు తెలిపారు. అలాగే మహిళలకు సంబంధించి గైనకాలజిస్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, అవసరమైన శస్త్ర చికిత్సలు కాన్పులు చేస్తున్నట్లు వైద్యాధికారి అనిల్ కుమార్ తెలిపారు. పూర్తిస్థాయిలో ఆరోగ్య సేవలు ఆసుపత్రికి వచ్చే వారికి అందించడం జరుగుతున్నదని ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ కే మద్దతు

**మధిర ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 52 శాతం బీసీల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడతామని పిసి సంఘాల నాయకులు ప్రకటించారు. శనివారం పట్టణంలోని ప్రైవేట్ అతిధి గృహంలో బిసి ఐక్య సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం మాట్లాడుతూ జనాభాలో అధిక శాతంగా ఉన్న బీసీల మనుగడ కోసం వారికి న్యాయంగా దక్కాల్సిన రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో బీసీ కులగనలను నిర్వహించి గుర్తింపుని ఇచ్చారని అన్నారు. రాజకీయాలలో బీసీ సంఘాల సామాజిక వర్గాల వారిగా రిజర్వేషన్లు ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్య గురించి ఎందుకు అవకాశం కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని అన్నారు. అవకాశం ఉన్న అన్ని అంశాలలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని తమ వర్గాల అభ్యున్నతికి సంక్షేమానికి కాంగ్రెస్ తోనే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉన్నదని బీసీ సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాల ఓట్లు కాంగ్రెస్ పక్షానికి మద్దతుగా నిలిచేలా కృషి చేస్తామని వారు ప్రకటించారు. వంగాల రామకోటి, తలుపుల వెంకటేశ్వర్లు, ఆలేరు సత్యనారాయణ, మల్లెల సత్యనారాయణ, తిరువేదుల రామకృష్ణ, కొండ, ఎస్ఆర్కె దురిశెట్టి జగన్నాథ చారి తదితరులు పాల్గొన్నారు.






# వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## -ప్రచారంలో దూసుకుపాతున్న తుమ్మల భిక్షం



**ప్రభాతవార్త ,ఖమ్మం రూరల్ :** వార్డు సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల బిక్షం తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామం లో ఉన్న 10వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల బిక్షం ప్రత్యర్ధులకు అందనంతగా తన ప్రచార దూకుడు కొనసాగిస్తున్నారు. గ్రామంలో కులాల కతీతంగా అందరితో మంచి సంబంధాలు కలిగివున్న తుమ్మల బిక్షం వ్యక్తిత్వం ఆయన గెలుపుకు సోపానంలా మారింది. వార్డులో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా, ఈ ఎన్నికల్లో అధికార పార్టీ తరఫున బరిలో నిలిచి ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. గ్రామంలో సౌమ్యుడిగా పేరు ఉండటంతో ఓటర్లు సైతం ఆయనను ఆదరిస్తున్నారు. తుమ్మల బిక్షం గెలుపుకు స్థానిక



యువత, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు సైతం సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే పార్టీ ఎన్నికల వార్డు ఇన్చార్జీలు చల్ల కృష్ణ, కొప్పుల అశోక్, వీరెల్లి అప్పారావు ల సారథ్యంలో ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు పేరం పెద్ద వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, పేరం శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రానేరు యాదగిరి కాంగ్రెస్ చేకూరి నరేంద్ర కుమార్, దాస్ మహారాజ్, ధార నాగభూషణం, పెనుగొండ వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, చల్ల సాంబయ్య, రానేరు మురళి, తుమ్మల వెంకటేష్ తదితరులు నిత్యం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ తుమ్మల బిక్షం గెలుపుకు కృషి చేస్తున్నారు.

# ప్రసాద్ బాబుకు జనం మద్దతు

## - 25వ డివిజన్లో దూసుకుపోతున్న వేముల

## - గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 25 వ డివిజన్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉన్న వేముల ప్రసాద్ బాబు ప్రచారంలో ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. గెలుపు దిశగా ఇంటింటి ప్రచారంలో ఆయన దూసుకుపోతున్నారు. మీకు నిస్వార్ధంగా సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని కార్పొరేషన్ ఎన్నికల్లో మీ ఓట్లు ద్వారా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నారు. డివిజన్లో నెలకొన్న సమస్యలన్నీటిని పరిష్కరిస్తానని కార్పొరేషన్ లోని 25వ డివిజన్





ను ఆదర్శవంతంగా నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తారని హామీ ఇస్తున్నారు. దీంతో ప్రజలు వేముల ప్రసాద్ బాబును గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

## - సుజాతనగర్లో శ్రావణి ప్రచార జోరు

## - కాంగ్రెస్, సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**



కార్పొరేషన్ గా ఏర్పడి తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్న సుజాతనగర్ 21 డివిజన్ నుంచి పోటీ చేస్తున్న తనను ఓటర్లు ఆశీర్వదించి




గెలిపించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి చింతలపూడి శ్రావణి అన్నారు. శనివారం 21వ డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ సిపిఎం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని తనని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తాను బరిలో ఉన్నానని, ప్రజలు తనకు ఈ ఒక్క సారి అవకాశ కల్పించాలని డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న లింగం పుష్పవతి

## - 22వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**



అభివృద్ధికి కేరాఫ్ గా నిలుస్తున్న లింగం కుటుంబం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 22వ డివిషన్లో బరిలో ఉన్న లింగం పుష్పవతి ఎన్నికల



ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకొని హస్తం గుర్తుపై ఓట్లు వేసి తలను గెలిపించాలని వేడుకుంటున్నారు తన భర్త లింగం పిచ్చి రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో ముమ్మురంగా సాగుతున్నారు ప్రతి ఒక్కరికి సుపరిచితులైన లింగం దంపతులను ఆదరిస్తూ తన పూర్తి మద్దతు వారికి తెలుపుతున్నారు. దీంతో పుష్పవతి గెలుపు నల్లేరు పై నడికే అని పలువురు చెప్పుకుంటున్నారు. డివిజన్ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నట్లు సంకేతాలు వినపడుతున్నాయి.

# ఎన్నికల్లో హట్రిక్ కొట్టనున్న కూరపాటి..

## - వినూత్న రీతిలో విస్తృత ప్రచారం..

## - ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న దంపతులు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 14వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి కూరపాటి సుధాకర్ రాజు ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించి హాట్రి కొట్టనున్నారు. శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో సిపిఐ నేత భాగం హేమంతరావు పాల్గొని ప్రచారాన్ని ముమ్మరం చేసారు. ఓటర్లను కలుసుకుని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మున్సిపాలిటీగా ఉన్న సమయంలో 12 వార్డు కౌన్సిలర్ తన సతీమణి కూరపాటి విజయలక్ష్మి ్ర గెలుపొంది వార్డు అభివృద్ధి కోసం విస్తృత సేవలు చేశారు. ఇప్పుడు కార్పొరేషన్ డివిజన్లో విజయలక్ష్మి భర్త సుధాకర్ రాజు బరిలో ఉండి ఎన్నికల ప్రచారంలో వినూత్న రీతిలో ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. టిడిపి మద్దతుతో సిపిఐ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను గెలిపిస్తే కార్పొరేషన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఓటర్లను కలిసి అభ్యర్థిస్తున్నారు. 14 వ డివిషన్ను కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ డివిజన్ గా నిలబెట్టి విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు.



# తండ్రి కోరిక మేరకే బరిలో...

## - 11వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న ఆకాంక్ష

## - గెలిపించగా ఇంటింటి ప్రచారం

## - ఎర్ర జెండాకు ప్రజల నుండి అనూహ్య ఆదరణ

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** తన తండ్రి కోరిక మేరకు ఆయన చూపిన బాటలోనే నడిచేందుకు పట్టబద్రురాలైన ఆకాంక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ అభ్యర్థిగా పడాల ఆకాంక్ష సిపిఐ పార్టీ బీఫారం అందుకుని ఎన్నికల బరిలో నిలిచారు. తన తండ్రి పడాల భవాని చూపిన మార్గంలో ఆయన నుండి రాజకీయ అనుభవాన్ని అందిపుచ్చుకున్న ఆకాంక్ష నిరుపేదలకు సేవ చేయాలని, డివిజన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయాలని మంచి సంకల్పంతో చిన్న వయసులోనే రాజకీయంలోకి అరంగేట్రం చేశారు. సామాజిక సేవలోనే తనకు తృప్తి ఉంది అంటూ కార్పొరేషన్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని కలిసి అభ్యర్థిస్తున్నారు. చిన్న వయసులో మంచి నిర్ణయం తీసుకుని తన తండ్రి పోలికను పునికి పుచ్చుకున్న ఆకాంక్షకు జనం నీరాజనం పలుకుతున్నారు.





# కేకే.. కే మా మద్దతు...

**- ప్రత్యర్థి ప్రలోభాలకు లొంగము అంటున్న ఓటర్లు**

**- డివిజన్ ఇన్చార్జిలతో విస్తృత ప్రచారం నిర్వహించిన కేకే**

**- ఓటర్లకు పక్క పార్టీ అభ్యర్థి బెదిరింపులు**

**- సంక్షేమ పథకాలు రద్దు చేస్తా అంటున్న ఆ నేత**

**- ప్రతి ఇంటి పెద్ద బిడ్డలా నేను ఉంటా అంటున్న కేకే**

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:





కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు రోజురోజుకు రసవత్తరంగా మారాయి అనడంలో అతిశయోక్తి లేదు. మరి ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కేకే శ్రీను రోజు రోజుకు ప్రజాదరణ తో ప్రచారంలో దూసుకుపోతున్న పద్ధతి ప్రతిపక్షాలకు నోటిలో వెలక్కాయలా పడినట్టు ఉంది. 25వ డివిజన్ సంబంధించిన ఒక పార్టీ నేత హిట్లర్ లాగా తాను చెప్పిందే వేదం తాను చేసిందే చట్టం అన్నట్టుగా డివిజన్ లో తాను నివాసం ఉంటున్న పరిసర ప్రాంత ఓటర్లను బెదిరింపులకు పాలు పడటం తీవ్ర చర్చ నీఅంశంగా మారింది. ఓటర్లు ఎవరైనా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కేకే శ్రీను కి ప్రచారం నిర్వహించిన, మద్దతు తెలిపిన రాబోయే రోజుల్లో కుటుంబ సభ్యుల పెన్షన్లు రద్దు చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వినపడుతున్నాయి. అంతేకాకుండా తాను గతంలో మీకు మున్సిపాలిటీ నుంచి బోర్లు వేయించానని లేక కాలువలు కట్టించాలని తనను కాదని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అవాకులు, చవాకులు మాట్లాడుతున్నానని ప్రజలు ఆరోపిస్తున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ 25వ డివిజన్ ఇన్చార్జిలతో విస్తృత ప్రచారం నిర్వహించిన కేకే వద్ద డివిజన్ ఓటర్లు తమకు వస్తున్న బెదిరింపుల గురించి ప్రస్తావించగా కేకే మీరెవరు అధైర్పడవద్దని ప్రతి ఇంటికి పెద్ద పెద్దకొడుకులా నిలబడి కాపాడుకుంటానని అంతేకాకుండా తాను గెలిచిన తర్వాత ప్రభుత్వ పరంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందజేస్తానని వాగ్దానం చేశారు. కొంతమంది తప్పుడు మార్గాల్లో సంపాదించిన డబ్బు ను చూసుకొని విర్రవీగుతున్నారని వ్యాఖ్యానించారు. తాను సింగరేణి సంస్థలో పనిచేసే ఒక ఉద్యోగినని నెలవారీ జీతం తప్ప అక్రమ సంపాదనకు ఆస్కారం లేదని తెలిపారు. తాను సంపాదించిన ప్రతి రూపాయికి ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ రూపంలో పన్ను చెల్లిస్తున్నానని కానీ కొంతమంది ప్రభుత్వానికి టాక్స్ లు కట్టకుండా కోట్లు గడించారని ఆరోపించారు. 25వ డివిజన్ ఓటర్లు ఇకనైనా మేలుకొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా ప్రార్థించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డివిజన్ ఇంచార్జిలు పార్టీ నాయకులు ఓటర్లకు ధైర్యం చెబుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని అభ్యర్థించారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు...

**- తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తా**

**- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి శాంతాదేవి**

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:






కార్పొరేషన్ ఎన్నికల్లో 16వ డివిజన్ నుండి సిపిఎం కాంగ్రెస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శాంతాదేవి అలియాస్ కన్నక్క ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. డివిజన్లోని ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. 16వ డివిజన్ ప్రజా సంకల్ప పత్రం మేనిఫెస్టోను ఓటర్లకు అందజేస్తున్నారు. డివిజన్ అభివృద్ధి తన ఏకైక ధ్యేయమని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. డివిజన్లో తాగునీటి సమస్య లేకుండా నిరంతరం నీరు అందిలా కృషి చేస్తానని డివిజన్ పరిధిలో వీధి దీపాలు సకాలంలో ఏర్పాటు చేయిస్తానని పారిశుధ్యం రహదారులు డ్రైనేజీ సమస్యలు వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు వితంతు దివ్యాంగులకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు కోసం కృషి చేస్తానని, దీంతో పాటు డివిజన్లో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం తాను పనిచేస్తానని తనకు అవకాశం కల్పించి గెలిపించాలని వేడుకుంటున్నారు.

# అందరికీ అందుబాటులో ఉంటా.. ఆదరించండి గెలిపించండి..!!

**- 28వ డివిజన్ నుండి బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మై బాలి సాహెబ్...**

**- ప్రచారంలో దూసుకుపోతున్న మై బాలి...**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :** ఏదులా పురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ డివిజన్ నుండి సిపిఎం, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన బిఆర్ ఎస్ అభ్యర్థి మై బాలి సాహెబ్ మహమ్మద్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నాడు. తను పుట్టి పెరిగిన ప్రాంతం కావడంతో చిన్నతనం నుండి అక్కడి ప్రజలతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ వారి హృదయాలను గెలుచుకుంటున్నాడు.. మై బాలి నీతి, నిజాయితీలు తెలిసిన అక్కడి ప్రజలు ఆయనకు వెన్నంటి నిలుస్తున్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా ప్రతిపక్ష పార్టీ తరఫున రంగంలోకి దిగిన మై బాలి కి అతని సామాజిక వర్గంతో పాటు మిగిలిన సామాజిక వర్గ ఓటర్లు కూడా అండగా నిలుస్తున్నారు.. ఇంటిటికి కి ప్రచారంలో వెళుతున్న ఆయనకు అవార్డులోని మహిళలు హారతులు ఇస్తూ స్వాగతం పలుకుతున్నారు. తనకు ఏ పదవి లేనప్పుడే వరంగల్ క్రాస్ రోడ్డు ప్రజలకు మైబాలీ ఎన్నో సేవా కార్యక్రమాలను చేశాడని అతనే కౌన్సిలర్ గా గెలిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందుతాయని స్థానిక ఓటర్ల అభిప్రాయపడుతున్నారు . కరోనా లాంటి ఆపత్కాల సమయంలో మై బాలి చేసిన సేవలను ఓటర్లు గుర్తు చేసుకుంటున్నారు.అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండి ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న కందాల ఉపేందర్ రెడ్డి సహాయంతో, సహకారంతో ప్రతి ఒక్కరికి కరోనా మందులు మాస్కులు పంపిణీ చేయడంతో పాటు శానిటేషన్ కార్యక్రమాలలో చురుకుగా ఉండి అందరికీ అందుబాటులో ఉన్న మై బాలి ఆ రోజున చేసిన సేవలను ఈరోజు ప్రజలు గుర్తు చేసుకోవడం గమనహారం.అంతేకాదు ఉన్నత విద్యను అభ్యసించి ఎవరి ప్రలోభాలకు లొంగకుండా తాను



నమ్ముకున్న పార్టీలోనే ఉంటూ ప్రజలకు సేవలు అందించడం ఆయనకు ఉన్న మరో ప్లస్ పాయింట్..గతంలో అక్కడ ప్రాబల్యం ఉన్న ఒక కమ్యూనిస్టు పార్టీ నుండి అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డప్పటికీ కూడా తాను నమ్మిన పార్టీలోనే ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని,తన ను ఆదరించి అభిమానించి ఓట్లు వేయాలని తద్వారా మీకు సేవకుడిగా పని చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాడు. అంతేకాకుండా శ్రీరామ్ నగర్ క్వార్టర్లను వెంటనే పూర్తి చేయిస్తానని, వరంగల్ క్రాస్ రోడ్డుకు కొత్త రేషన్ షాపును తెప్పిస్తానని,రైతు బజార్ ను నిర్మిస్తానని ప్రజలకు హామీలు ఇస్తూ ఓటర్ల హృదయాలను గెలుచుకుంటున్నాడు. 28వ వార్డులో ని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కందాల ప్రోత్సాహం తో బెల్లం వేణు సహకారం తో సిపిఎం,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తల సహకారంతో తాను వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెబుతూ ఓటర్లను ఆకట్టుకుంటున్నాడు.

# ప్రచారంలో సత్తా చాటుతున్న నారీశక్తి

**- ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా మిరియాల అనూష**

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



విద్యావంతులైన యువత ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న ఎంతో జనం నీరాజనం పలుకుతున్నారు. యువకులతో సమానంగా యువతులు సైతం తామేమి తక్కువ కాదు అన్నట్లు పోటీలో నిలబడి ప్రచార జోరును సాగిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిర్యాల అనుష ఇంటింటి ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతున్నారు. పట్టబద్రురాలైన యువతిని గెలిపించేందుకు స్థానిక మహిళలు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇంటింటికి తిరుగుతూ హస్తము గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీలోని అభివృద్ధి సాధ్యం అవుతుందని తనను గెలిపిస్తే డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తానంటూ అభ్యర్థిస్తున్నారు. 11వ తేదీన జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నారు.

---

# మనస్సు న్న వ్యక్తి బుర్రా మహేష్...

**- గ్రామ హితం కోసం ముందుకు వచ్చిన నేత...**

**- అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మహేష్...!**

**- శీనన్న సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్న మహేష్...**



ప్రభాతవార్త ఖమ్మం రూరల్ :

తోటి వ్యక్తి ఆపదలో ఉంటే రూపాయి కూడా సహాయం చేయని వ్యక్తులు ఉన్న ప్రస్తుత సమాజంలో తన గ్రామాభివృద్దే తన లక్ష్యమని, తాను సంపాదించిన దానిలో గ్రామ ప్రజల అవసరాలను తీర్చడంతోపాటు గ్రామానికి అవసరమయ్యే అన్ని మోలిక వనరులను ఏర్పాటు చేస్తానని... రాజకీయాలలోకి ప్రవేశించిన కొద్ది రోజుల్లోనే గ్రామ ప్రజల హృదయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకొని ముందుకు నడుస్తున్న వ్యక్తి బుర్రా మహేష్.. ప్రస్తుతం ఏదులా పురం మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికలలో 7 వ వార్డు నుండి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో, ఆయన సహకారంతో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుర్రా మహేష్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నాడు. ఇందులో భాగంగా ప్రజలకు ఏమి అవసరమో వాటిని తాను నెరవేరుస్తానని ప్రజలకు మాట ఇస్తూ వారి హృదయాలను గెలుచుకుంటున్నాడు.. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ, తెలంగాణలో కీలక భూమిక పోషిస్తున్న మంత్రి పొంగులేటి సొంత నియోజకవర్గం లో ఏదులాపురం భాగమైనప్పటికీ కూడా ప్రభుత్వ నిధుల పైనే ఆధారపడకుండా తాను కష్టపడి సంపాదించుకున్న సొమ్ము నుండి గ్రామానికి అవసరమయ్యే మోలిక వసతులను ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాడు..కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నాడు. గుర్రాలపాడు గ్రామంలో ఎంతో కాలం క్రితం ఆ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా నిర్మించుకున్న శివాలయం,రామాలయం దేవాలయాలు ఉన్నవి.. అయితే వాటిని ఇంతవరకు ప్రారంభించుకోలేదు.కాగా ఆ రెండు దేవాలయాల ప్రారంభానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని తన సొంత డబ్బులతో గ్రామ పెద్దల సహకారంతో ఆ కార్యాన్ని నిర్వహిస్తానని ప్రజలకు హామీ ఇచ్చి వారి మనసులను గెలుచుకున్నాడు.. అంతేకాకుండా గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులకు సంబంధించిన కభరస్థాన్ చుట్టూ ఎంతో కాలం నుండి ప్రహరీ లేదు.. అక్కడ కనీసం కాళ్ల కడుక్కోవడానికి నీటి సౌకర్యం కూడా లేక ముస్లింలు ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ విషయాన్ని కూడా మహేష్ గమనించి తన సొంత డబ్బులతోకబరస్థాన్ కు ప్రహరీ నిర్మించి, బోరు వేయిస్తానని వారికి హామీ ఇచ్చాడు... దీంతో ఆ గ్రామంలో ఓటర్లందరూ మహేష్ మంచి మనసును మెచ్చుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు మంత్రి పొంగులేటి ఇచ్చే నిధులతో, మరోవైపు తన సొంత డబ్బులతో చేసే కార్యక్రమాల వలన గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ఆ గ్రామంలోని యువకులు పేర్కొంటున్నారు..

## సింగరేణి కార్మికవర్గం దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:

ఈ 12 నెల నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై తల పెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని ఐక్యతను చాటాలని ఐఎఫ్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరులో ఈ నెల 12న జరగ నున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ఉద్దేశం కార్మికులను కట్టుబానిసలుగా మార్చిందుకేనేనని దేశంలో 50



కోట్లమంది అసంఘటి త, సంఘటితరంగ కార్మికు లకు మెడకు నాలుగు లేబర్ కోడ్ లు ఉరితాడులాంటి వని లేబర్ కోడులను రద్దు చేస్నేతవరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సి న అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమలో ఐఎఫ్ టియు జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, నాయకులు నల్ల రమేష్, నాగార్జున, ఆదిలక్ష్మి, రాధ, ప్రణయ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెండో ఓటు తొలగింపు ప్రక్రియ

**- తహసిల్దార్ గోపాలకృష్ణ**

పినపాక, ప్రభాతవార్త, పిబ్రవరి 07:



ఒకే ఓటర్‌కు రెండు చోట్ల ఓటింగ్ కార్డులు ఉన్నట్లయితే వాటిలో ఒక కార్డును తొలగిస్తున్నామని మండల తాసిల్దార్ గోపాల కృష్ణ తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు అయన తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు డబుల్ ఓటింగ్ కార్డుల గుర్తించి, తొలగింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది అని అయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉంటే, అట్టి వివరాలు సంబంధిత అధికారిక సైట్‌లో అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. అట్టి వివరాల ఆధారంగా సంబంధిత ఓటర్లకు సమాచారం అందించి, వారి సమ్మతితో ఒక ఓటును మాత్రమే కొనసాగించి, మిగిలిన మరో ఓటును తొలగిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ వల్ల ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా మారుతుందని, ఎన్నికల నిర్వహణలో గందరగోళం తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వెంటనే తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

## అమ్మెర్దలో పాలకవర్గ సమావేశం

అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 07:

అమెర్ధ గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్స కృష్ణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని వీధిలైట్లు ఏర్పాటు, మురికి కాలువల శుభ్రత, త్రాగునీటి సమస్య, జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించిన పనులు గురించి అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లే అంతర్గత రహదారుల గురించి చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ కోర్స కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల అంజిబాబు పంచాయతీ కార్యదర్శి, బానోత్ సైదులు, వార్డ్ మెంబర్లు, అనంతనేని సురేష్, కోర్స తిరుపతమ్మ, కుంజా సుజాత, కారం సావిత్రి, పాయం నాగేశ్వరావు, గొంది అర్జున్, కంచర్ల స్వర్ణలతతదితరులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాంబార్ రాజశేఖర్ నియామకం పట్ల హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 నందు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సాంబార్ రాజ శేఖర్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ (టీ బీ జీ కే ఎస్) సెంట్రల్ కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమితులు కావడం పట్ల ఏరియా టీ బీ జీ కే ఎస్ బ్రాంచి నాయకులు వర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అయనకు ఈ నియమాక ఉత్తర్వులను శనివారం టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి చేతుల మీదుగా ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాజశేఖర్ రాష్ట్ర టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ కు, మంచిర్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు ప్రభుత్వ విప్, మాజీ ఎంపీ, బాల్క సుమన్ కు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ



ఎమ్మెల్యే రేగా కాంతరావు కు, టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణకు, జనరల్ సెక్రటరీ. కె. సురేందర్ రెడ్డి కు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి కి, సీనియర్ వైస్ ప్రసిడెంట్ నూనె కొమరయ్య, మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు, నిఖిల్, అశోక్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో మెరిసిన విద్యార్థులు

మణుగూరు. ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:




పినపాక నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో మణుగూరులోని రాధిక కాన్సెప్ట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచినట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం నరేష్ శనివారం తెలిపారు. ఇటీవల మణుగూరు జడ్పీ కో ఎద్యుకేషన్ హై స్కూల్ లో జరిగినటువంటి క్యారంస్ డబుల్స్ విభాగంలో ఎం. శాన్వి (9వ తరగతి ) ఎస్. వేదశ్రీ (8వ తరగతి ) కి చెందిన విద్యార్థినులు అదేవిధంగా పురుషుల చెస్ విభాగం లో కే. పవన్ (9వ తరగతి ) నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించి, జిల్లా స్థాయికి ఎంపిక కావడం తో ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్స్ సీ హెచ్ జయసింహా రెడ్డి, జి. సంపత్ రెడ్డి , నూకారపు రమేష్ , బద్దం శ్రీనివాస రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ ఎం నరేష్, కోఆర్డినేటర్స్ ఉష, కీర్తి పాఠశాల పీఈటీ నరేందర్, ఉపాధ్యాయుల అభినందనలు తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను ఏరియా జిఎం దుర్గం రామ చందర్ చేతులు మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు, మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు శనిగరపు కుమారస్వామి, ఏరియా ఎస్ ఓ టు జిఎం బి శ్రీనివాసచారి అధికార ప్రతినిధి ఎస్ రమేష్, మణుగూరు ఏరియా లైజెన్ ఆఫీసర్ ఎం నరసింహారావు, ఏరియా రక్షణ అధికారి ఏవి రామారావు. మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు ప్రమోద్, మామిడి రాజు, అశోక్, డి శ్రీను, వినోద్, మధుబాబు, అనిల్, బిక్షారావ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## ఈ-బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సన్మానం

పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:



మండల పరిధిలోని ఇ బయ్యారం వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ ఆధ్వర్యంలో నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎంపిడిఓ వెంకటేశ్వరరావును శనివారం కలిసి ఘనంగా సన్మానించారు. వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ మాట్లాడుతూ గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన ఎంతో సహకారం అందించారన్నారు. మండల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిదంగాఇ బయ్యారం క్రాస్‌రోడ్ లో ఉన్న సమస్యలను ఎంపిడివో దృష్టికి తీసుకెళ్ళి క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిన మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు వెన్న భాస్కర్ రెడ్డి, పోలిశెట్టి మోహన్ రావు, వల్లబోజు లక్ష్మణ్, వేలాదండి లక్ష్మణరావు, గీదా సాయి పాల్గొన్నారు.

## అబద్దాలను నమ్మవద్దు

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు కేంద్ర కార్మిక శాఖ సింగరేణి పారిశ్రామిక ప్రాంతాలలో సమావేశాలు నిర్వహిస్తూ అబద్దాలను ప్రచారం చేస్తున్నారని కేంద్ర కార్మిక శాఖ నిర్వహించే లేబర్ కోడ్ ల అనుకూల సమావేశాలను కార్మికులు బహిష్కరించాలని సిఐటి యూ జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి అన్నారు. అయన శనివారం మణుగూరులో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6న మణుగూరు ఏరియా లో రెండు ప్రాంతాల్లో కేంద్ర కార్మిక శాఖ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా వచ్చి లేబర్ కోడులకు అనుకూలంగా ప్రచారం నిర్వహించడం ప్రారంభించారని ఇది గమనించిన కార్మికులు ,కార్మిక సంఘాల నాయకులు సమస్యలపై నిలదీయడంతోటి అధికారులు వెనుతిరిగారని అన్నారు. ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మణుగూరు ఏరియా కేంద్రంగా సమ్మె జయప్రదం కోసం కరపత్రాలు బుక్లెట్లు పంపిణీ చేస్తూ అడ్డా మీటింగ్ లు ఫిట్ మీటింగ్ లు నిర్వహిస్తూ కార్మికుల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గద్దల శ్రీనివాస్ రావు కొడిశాల రాములు సత్రపల్లి సాంబశివరావు, వెంకటరత్నం విల్సన్ మాచార లక్ష్మణరావు, సాయి కృష్ణ,సుమన్, భీమయ్య, హిమంబి తదితరులు పాల్గొన్నారు.



## ఇటువంటి ఆక్రమణలే అడ్డంకులు..!?

**- రోడ్డు పక్కన సైడ్ డ్రైన్లపైనే గదుల నిర్మాణాలు**

**- కూడళ్లలో కనిపిస్తున్నా పట్టించుకోని అధికారులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:**






మండల కేంద్రంలో ఇటీవల రహదారులు, సైడ్ డ్రయిన్ల ఆక్రమణల విషయం స్థానిక ప్రజల్లో పెద్ద చర్చినీయాంశంగా మారింది. రద్దీగా ఉండే కూడళ్ళలో మూల మలుపుల వద్ద రోడ్లు ఇరుకుగా మారడం ఇందుకు ప్రధాన కారణం. మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా, జూలూరుపాడు గ్రామంలోకి వెళ్లే రావి చెట్టు బజార్ కూడలి, పాపకొల్లు క్రాస్ రోడ్ కూడళ్లలో రాకపోకల సమస్య జటిలంగా మారింది. కొందరు సైడ్ డ్రైన్లను ఆక్రమించడం, వాటిపైన చిన్న చిన్న గదులను నిర్మించి అందులో చిరు వ్యాపారాలను ప్రారంభిస్తున్నారు. ఇటువంటి ఆక్రమణ స్థలాల్లో నిర్మించిన గదులను అద్దెలకు కూడా ఇస్తున్నారు మరికొందరు. సైడ్ డ్రైన్లపై గదులు నిర్మాణం జరపడంతో చివరకు వ్యాపారం రోడ్డుపైనే సాగుతుంది. మరి కొంతమంది జనావాసాల ముందున్న సైడ్ డ్రైన్లను కూడా ఆక్రమించుకున్నారు. ఒకరిని చూసి మరొకరు ఈ విధంగా ఆక్రమణ పర్వం సాగించడంతో రోడ్లు మూసుకుపోతున్నాయి. కొన్నేళ్లుగా సాగుతున్న ఈ రహదారుల ఆక్రమణ పర్వం కళ్ళ ముందు కనిపిస్తున్నా సంబంధిత అధికారులు కనీస చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. దీంతో నిత్యం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన కూడళ్ళ వద్ద ప్రజల అవస్థలు పడాల్సి వస్తుంది. సైడ్ డ్రైన్ల ఆక్రమణ కారణంగా చివరకు డ్రైన్లలో మురికి నీరు ప్రవాహానికి కూడా అవకాశం లేకుండా పోయింది. డ్రైన్ల లోపల ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోవడంతో రోడ్డు వెంట ప్రయాణించే ప్రజలు దుర్వాసనను సైతం భరించలేకపోతున్నారు. రోడ్లు, సైడ్ డ్రెయిన్లను ఆక్రమిస్తున్నా సంబంధిత యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజానీకం ప్రశ్నిస్తోంది. జిల్లా అధికారులు స్పందించి మండల కేంద్రం ప్రధాన రహదారితో పాటు, ప్రధాన కూడళ్ళలో ఆక్రమణల తొలగింపు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉప సర్పంచ్ ఆళ్ళ ప్రవీణ్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:**



మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్ సంగం లక్షీ ్మ కుమారి ఉప సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యేక అభివృద్ధి నిధులు ఐదు లక్షలు, ఎంపీ లాడ్స్ నిధులు 5 లక్షలు మొత్తం 10 లక్షల వ్యయంతో జనావాసాల మధ్య అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని రహదారులు సైడ్ డ్రైన్లను నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ సూపర్వైజర్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి హారిక, రామాలయ కమిటీ చైర్మన్ లేళ్ల అప్పిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి జూలూరుపాడు జనసైనికులు

**- జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలుచోట్ల జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయం కోసం జూలూరుపాడు మండలం నుంచి జనసైనికులు ప్రచారం కోసం వెళ్లనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం జనసేన పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పలుచోట్ల జనసేన పార్టీ ఎన్నికల బరిలో నిలిచిందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జనసేన పార్టీ బీఫామ్ తో 22 స్థానాల్లో పోటీలో ఉందని, అభ్యర్థులకు అండగా ఉంటూ వారి గెలుపు కోసం జూలూరుపాడు మండలం నుంచి జనసైనికులు, వీర మహిళలు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు భారీగా తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల నాయకులు తాటికొండ చలపతిరావు, చలమల విజయ్, పర్స నాగరాజు, పురేటి ఉదయ్ కిరణ్, సారంగి మల్లికార్జున్, గణప సాయి, ధర్మరాజుల బన్నీ, యాస రాకేష్, రేగుముడి పుల్లారావు, నిమ్మటూరి తరుణ్, మద్దిబోయిన యల్లేశ్వరావు, సాయి కిరణ్ పలువురు పార్టీ కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**





**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల లో శనివారం రాత్రి ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి అలానే సెయింట్ జోసెఫ్ వ్యవస్థాపకులు సిస్టర్ జస్టిస్ సేన పతి హాజరైనాజిల్లా ఎస్పీ ను శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేసినారు అలానే విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ని ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేసినారు ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ విలువైన జీవితం పాఠశాల నుండే నాంది పలుకుతుంది అని ఎస్పి రోహిత్ రాజా అన్నారు విద్యార్థులు వేసిన ఆటపాటలకు కేరింతలతో సభా ప్రాంగణం మారుమోగింది సంస్కృత కార్యక్రమాలను ఆస్వాదించిన ఎస్పీ రోహిత్ తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొచ్చాయి అంటూ పిల్లలతో పంచుకున్నారు మన చదివే మన తల్లిదండ్రులకు గొప్ప పేరును తెచ్చి పెడుతుంది అన్నారు నేరాలు పట్ల చిన్ననాటి నుండే విద్యార్థులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు పాఠశాలలోనే గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ బహుమతులను ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు ఈ సందర్భంగా డిఇఓ నాగలక్ష్మి మాట్లాడుతూ నూతన సమాజ ఆవిష్కరణ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుంది అన్నారు తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే పిల్లల జీవితాన్ని ఆవిష్కరి అన్నారు విద్యార్థులు నిర్మించిన సాంస్కృత నృత్యాలు అక్కడున్న అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలోని సీఐ శ్రీలక్ష్మి మండల విద్యాశాఖ అధికారి సోరయ్య రిటైర్డ్ ఎంఈఓ ఎం సత్యనారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లతా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి స్కూల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## 19వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి హవా

**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



పట్టణంలోని 19 వ వార్డులో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి భూక్యా సరోజ గెలుపు దిశగా ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన భూక్య సరోజ గెలుపు ఖాయం అంటూ ఓటర్లు పేర్కొంటున్నారు. గతంలో రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా పూర్తి అనుభవం ఉన్న భూక్య సరోజ మూడోసారి విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం వార్డులోనే ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తారని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా ద్రోహం చేసిందని పేర్కొన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

## రెండవ వార్డులో బిఆర్ఎస్ విజయం పక్కా

**- వెనుకంజలో కాంగ్రెస్**

**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**




పట్టణంలోని రెండో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కటకం పద్మావతి విజయం పక్కా అంటూ ఓటర్లు పేర్కొంటున్నారు. రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా గెలుపొందిన పద్మావతి మూడోసారి విజయం సాధించబోతుందని వార్డు ప్రజలు బాహాటంగానే పేర్కొంటున్నారు. కౌన్సిలర్ గా పది సంవత్సరాల అనుభవం ఉన్న కటకం పద్మావతి వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి వార్డు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో విశేష కృషి చేసింది. అనునిత్యం ప్రజల్లో మమేకమై వార్డులోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండే కటకం పద్మావతికే తమ ఓటు అంటూ వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. గెలుపు ఖాయం అంటూ మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నట్లు కటకం పద్మావతి పేర్కొన్నారు. తమ ఓటమి కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా వార్డు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ప్రజలు కాంగ్రెస్ చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దని కోరారు.



## బిఎలఓలకు అవగాహన సమావేశం

<u>అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:</u>
రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 11వ తేదీన అశ్వారావుపేటలో జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం స్థానిక



మున్సిపల్ కార్యాలయంలో బిఎలఓలకు ఓటర్ స్లిప్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో ఓటర్ స్లిప్పులు పంపిణీ సమయంలో నిష్పక్షపాతంగా స్లిప్పులు పంపిణీ చేయాలని, ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు వాటర్ స్లిప్పులు పంపిణీ దారులకు స్పష్టం చేశారు. ఈ క్రమంలో బిఎలఓలకు ఓటర్ స్లిప్‌ల పంపిణీ మెటీరియల్ ను అందజేశారు. ఆదివారం సాయంత్రం కల్లా స్లిప్పులు పంపిణీ కార్యక్రమం ముగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి సిబ్బందితో అడిషనల్ డిఆర్‌డిఓ సమీక్ష

<u>దమ్మపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:</u>
మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులుతో అడిషనల్ డిఆర్‌డిఓ రవి ఉపాధి హామీ పథకం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ సమీక్షలో ప్రతి గ్రామ పంచాయతీలో సోమవారం నాటికి 50



మంది కూలీలు పని చేయాలని, ఆ విధంగా లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. ప్రస్తుతం మండలంలో 800ల మంది పని చేస్తున్నాని, పంచాయతీకి 27 మంది వస్తున్నారని అన్నారు. మార్చి లోపు లేబర్ బడ్జెట్ పూర్తి చేయాలని, మెటీరియల్ పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పల్లె ప్రకృతి వనాలు శుభ్రం గా ఉంచాలని, డంపింగ్ షెడ్‌లను ప్రతీరోజు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తిచేసి విత్తనాలు నాటాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండలంలోని ఆకినేపల్లి పంచాయతీలో పర్యటించిన డిఆర్‌డిఓ గ్రామ పంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, ఎపిఓ సుధాకర్, సర్పంచ్ నర్సింహారావు, సెక్రటరీ మహ్మద్ పాషా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 18వ వార్డు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే జారె

<u>అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:</u>
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమలశెట్టి వెంకన్నబాబు గెలుపే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజల మధ్యకు వెళ్లి శనివారం ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలో ప్రతి వీధి తిరుగుతూ ఇంటిటి



ప్రచారం చేపట్టారు. ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకోవడం ద్వారా పరిష్కారం వేగంగా అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను తన కష్టంగా భావించడం నిజమైన నాయకుడి లక్షణమని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులే ప్రజల గుండెల్లో నిలుస్తారని ఆయన స్పష్టం చేశారు. 18వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసమే తిరుమలశెట్టి వెంకన్నబాబుని కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉంచుతున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అండగా నిలిచి హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను ఎమ్మెల్యే జారె కోరారు. ఈ ప్రచారంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2వ వార్డులో పోటీ పోటీగా అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

<u>అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:</u>
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 2వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని, మరోపక్క బిఆరఎస్ పార్టీ అభ్యర్థిని తమ నాయకులు, మద్దతు



దారులతో డప్పు వాయిద్యాలతో, బాణసంచా కాల్చుతూ గడప గడపకు శనివారం సుడిగాలి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన దగ్గుమల్లి మోనిక విజయం కోసం నాయకులు ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలపించాలని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం జరిపారు. అదే విధంగా బిఆరఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న రత్నవేణి నాయకులతో కలిసి గడప గడపకు 2వ వార్డులో తిరుగుతూ జోరుగా ప్రచారం చేశారు. ప్రధాన అభ్యర్థుల పోటాపోటీ ప్రచారంతో 2వ వార్డు దద్దరిల్లింది.






## బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత

### యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ

<u>దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :</u>
దమ్మపేట మండల పరిధి నందు బాల్యవివాహాల నిర్మూలన అవగాహన ప్రచార రథం మండల పరిధిలోని గ్రామాలలో ప్రచారం శనివారం చేపట్టారు. బాల్యవివాహాల మీద అందరికీ అవగాహన ఉండాలని, బాల్య వివాహాల చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని ప్రజలకు అవగాహన కొరకు రథాన్ని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించాలని ఏఐడీ సంస్థ నిర్ణయించింది. బాల్యవివాహాలు ప్రోత్సహించిన, సహకరించిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒకే రకమైన చట్టం ఉంటుందని దీనికి లక్ష రూపాయల వరకు జరిమానా, రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. అవగాహన కల్పించడం కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార





రథాన్ని కొనసాగించటం జరుగుతుంది. చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన హార్మోన్స్ డెవలప్ కాకపోవడం వలన పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని తెలిపారు, 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకి 21 సంవత్సరాలలోపు మగ వ్యక్తికి పెళ్లిళ్లు చేయడం నేరమని చట్టపరిధిలోకి వస్తారని అలాగే ఆడపిల్లలకి భవిష్యత్తు పరంగా అభివృద్ధి చెందడం ఉండదని చదువులకు దూరం అవుతారని వాళ్ళనే రేపటి పౌరులు కనుక దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత వాళ్ల మీద ఉన్నది కనుక చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసి వాళ్ళ జీవితం అనర్థాలకు గురి చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ రెవిన్యూ ఆఫీసర్ రామ్ నరేష్ , మండల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ రెడ్డి, సర్పంచ్ రమాదేవి,పంచాయతీ కార్యదర్శులు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి ,మోనిక, పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం వినోదం

### ప్రతి ఒక్కరూ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి

<u>కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:</u>
విజ్ఞానం వినోదానికి నిలయాలు గ్రంథాలయాలని లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి అన్నారు.కామేపల్లి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గ్రంథాల య సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థాని క ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శని వారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయం ద్వారా అందిస్తున్న సేవల ను, సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రాధా న్యతను, పుస్తక పఠనం వలన కలిగే ప్ర యోజనాలను ఆమె వివరించారు.అనం తరం మాట్లాడుతూ పుస్తక పఠనం మా నవాళి అభివృద్ధికి తొలి మెట్టు అన్నారు. పుస్తక పఠనం పట్ల మక్కువను పెంపొం దించుకోవాలని కోరారు.విద్యార్థులతో పా టు ప్రతి ఒక్కరు గ్రంథాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రం థాలయ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపా ల్ విద్యాసాగర్, అధ్యాపకులు డి.శ్రీనివా సరావు, వై.శివ, పి.వెంకటరత్నం, బి. కృష్ణమూర్తి, కె.శాంతి ప్రియ, బి.ప్రసాద్,వినోద్, రషీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీలో హోరాహోరీ ప్రచారం

## పురపోరు ప్రచార హోరు

## గల్లి గల్లి ను చుట్టేస్తున్న అభ్యర్థులు

## మిగతా మూడు రోజులు తారాస్థాయికి

## రంగంలోకి రాజకీయ పార్టీల ముఖ్య నేతలు



వైరా టౌన్ ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీలో అభ్యర్థులు తరఫున ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. ఈ ఎన్నికల్లో ప్రధానంగా పోటీ కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య నెలకొంది. విటి తో పాటుగా సిపిఎం సిపిఐ బిజెపి ఇతర గుర్తింపు పొందిన పార్టీలు స్వతంత్రులు బరిలో కూడా ఉన్నారు. అభ్యర్థుల ప్రచారం జోరందుకోగా కాంగ్రెస్ బీఆర్ఎస్ లోని కీలక నేతలు రంగంలోకి దిగారు. మనది ఈ గుర్తే అంటూ ఎన్నికల బరి లో నిలిచిన అభ్యర్థులు ప్రచార వేగాన్ని పెంచారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను పలకరిస్తూ తమకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో మైకులతో వీధులన్నీ దద్దరిల్లుతున్నాయి .ఎక్కువ మంది గుమ్మ గుడిని ప్రాంతాల్లో అభ్యర్థులు వారితో మాట కలిపి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అంతేకాక తమ గుర్తులతో కూడిన పోస్టులు చూపిస్తూ గుర్తుంచుకోండి అని కోరుతున్నారు. జెండా కట్టు మైకు పట్టు, వైరా మున్సిపాలిటీలో అభ్యర్థులు ప్రచారాన్ని కొంతపుంతలు తొక్కిస్తున్నారు. వీధులన్నీ పార్టీల జండాలతో కళకళలాడుతున్నాయి.వాహనాలకు జెండాలు ఫ్లెక్సీలు మైకులు అమర్చి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇక అభ్యర్థుల ఫోటోలు గుర్తులతో ఉన్న పోస్టర్లు ఫ్లెక్సీలను కూడాల్లో ఏర్పాటు చేస్తూ ఓటర్లు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయాన ప్రచారానికి సోషల్ మీడియాని కూడా ఉపయోగించుకుంటున్నారు.మూడు రోజులు చుట్టేసాఎన్నికల ప్రచారం గడువు సోమవారం సాయంత్రం తో ముగియ నుంది దీంతో ఇన్నాళ్లు టిక్కెడు సాధించడం రెబల్స్ నచ్చ చెప్పడంతో బిజీగా ఉన్న అభ్యర్థులు ఇప్పుడు ప్రచారం లో వేగం పెంచారు మిగిలిన మూడు రోజుల్లో వార్డుల్లోని ప్రతి గల్లీని చుట్టేయడం ఓటర్లందరూ కలవడం లక్ష్యంగా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ప్రచారంలో నిమగ్నం అవుతున్నారు. ఓసారి ఓ అభ్యర్థి వచ్చి వెళ్ళగానే వారికి సంబంధించిన ప్రచార వాహనాన్ని గల్లీకి పంపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తుండగా బిఆర్ఎస్ తమ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రస్తుతం అభివృద్ధి జరగడం లేదంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ తదితరు పార్టీలు కూడా ఇదే తరహా ప్రచారం చేస్తున్నాయి. ప్రచారంలో అగ్రనేతలు కాంగ్రెస్ బి ఆర్ఎస్ సిపిఎం పార్టీ అభ్యర్థుల తరఫున అగ్రనేతలు రంగంలో దిగారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటుగా రాష్ట్ర హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాదరావు, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్లరంగారావు, టిడిపి నాయకులు చెరుకూరి చలపతిరావు, బి ఆర్ ఎస్ పార్టీ తరఫున 20 వార్డులలో మిత్రపక్షాల అభ్యర్థుల ప్రచారంలో వైరా మున్సిపాలిటీ ఇంచార్జ్ పువ్వాడ అజయ్ కుమార్ ప్రతి వార్డులో ఐదుగురు అనుచరులను ఇన్చార్జిలుగా నియమించారు. వారు ఎప్పటికప్పుడు పార్టీల పరిస్థితిని వివరిస్తున్నారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి, సిపిఎం సిపిఐ పార్టీల తరఫున బొంతు రాంబాబు, పోతినేని సుదర్శన్,భాగం హేమంతరావు ఇరు పార్టీల నాయకులు పలు వార్డులో రోడ్ షోలు నిర్వహించారు. కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

# మున్సిపాలిటీ లో కూల్చిన చిరు వ్యాపారుల దుకాణాలను పరిశీలించిన డి సి ఎం మల్లు.



వైరా టౌన్ ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

వైరా పట్టణం లో గత ప్రభుత్వం కూ ల్చి వేసిన చిరు వ్యాపారుల దుకాణాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం వైరా రింగ్ రోడ్డు విస్తరణ,రోడ్డు విస్తరణ పేరుతో 50 ఏళ్లుగా రకరకాల వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చి వేశారు. వారిలో 17 మంది ముందుగా హై కోర్టు నుండి స్టే తెచ్చుకుని దాన్ని ఎప్పటికప్పుడు పొడిగించుకుంటూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రోడ్డు విస్తరణ ,రింగ్ రోడ్డు విస్తరణ చేయలేదు గాని బ్రతుకు దెరువుకోసం వ్యాపారం చేసుకునే వారిని రోడ్డున పడేశారు. అయితే కూల్చి వేసే సమయం లో కాంగ్రెస్ పార్టీ బాధితులకు కనీస మద్దతు ఇవ్వలేదు. సరి కదా రెండేళ్లుగా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ,వైరా మండలానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కవీరి సమస్య పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. 4 రోజుల్లో వైరా మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఉప ముఖ్యమంత్రి కూల్చి వేసిన దుకాణాలను పరిశీలించటం , షాపుల పునః నిర్మిస్తామని ఆయన స్వయంగా హామీ ఇవ్వటం చర్చనీయాంశం అయింది.తొలుత వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా ఆయన తో కలిసి వచ్చి శనివారం ఉప ముఖ్యమంత్రి బాధితుల తో ముచ్చటించారు. ఆ మేరకు సానుకూలంగా స్పందించిన మల్లు నష్ట పోయిన వ్యాపారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు గా ఉంటుందని అదే ప్రదేశం లో షాపులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి ,స్వంత మండలానికి చెందిన వాడిగా హామీ ఇవ్వటం తో బాధితులు ఆనందం వ్యక్తం చేసారు. ఆయన వెంట రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ కార్డుకు వారంటీ లేదు..

## తాత మధుసూదన్ రావుమున్సిపాలిటీల అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## నన్ను గెలిపించండి సేవకురాలుగా పనిచేస్తా... కట్టా స్వరూప రాణి

వైరా టౌన్ ఫిబ్రవరి 7(ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీలకు వారంటీ లేదని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9, 6, 5 వార్డుల్లో సిపిఐ సిపిఎం టిఆర్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో తాతా మధుసూదన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఓటరు బుద్ధి చెప్పాలని అన్నారు.వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేసింది కేసీఆర్ అని 25 నెలల కాలంలో ఒక్క అభివృద్ధి పని జరిగి ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. వైరా మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ ఇండోర్ స్టేడియం వైరా రిజర్వాయర్ ట్యాంక్ బండ్ శాకాహార మాంసాహార సమీకృత కేంద్రాలు గిరిజన భవనం వంటి నిర్మాణాలు చేపట్టింది టిఆర్ఎస్ ప్రభుత్వం వే అని బిఆర్ఎస్ ను గెలిపిస్తే అభివృద్ధి జరిగినట్టైనని అన్నారు.అనంతరం చైర్పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్నామని వైరా మున్సిపాలిటీలో నన్ను గెలిపిస్తే వైరా ప్రజలందరికీ సేవకురాలుగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్య వీరభద్రం ,జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు, లకావత్ గిరిబాబు, బానోత్ మంజుల మదన్లాల్, టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నాం






# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలిఎంఈఓ జయరాజ్

కారేపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రధానంగా తమ జీవితాన్ని ఉన్నత స్థానంలోకి తీర్చిదిద్దాలనుకుంటే విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని గ్రహించాలని మండల విద్యాశాఖ అధికారి జయ రాజ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూరిబావిద్యాలయందు శనివారం ఫేర్వెల్ డే





నిర్వహించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. తల్లిదండ్రుల ఆశయాలు కనుగుణంగా నడుచుకుంటూ పిల్లలు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. నేడు మారుతున్న టెక్నాలజీల కనుగొణంగా విద్యార్థులు తమ చదువును కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉంటే ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సంరక్షణలోనే తమ బావి జీవితానికి బాటలు వేసుకోవాలని కోరారుజాతీయస్థాయిలో అవార్డు అందుకున్న స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్యను ఉపాధ్యాయ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఏ విధంగా వివిధ పోటీలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు తెలుపుతూ బహుమతులు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి ్మ కవితా ఝాన్సీ వసంత సరిత కృష్ణవేణి అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ముచ్చర్ల సర్పంచ్ లూసి ని సన్మానించిన పాస్టర్స్ ఫెలోషిప్

కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయ తీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి ని పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. లూసి నాలుగు సార్లు సర్పంచ్ గా ఎన్నిక కావడం,సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సన్మానించి ఆమె సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్ర మంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి యన్నమాల శ్యాంసుందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సాల్మన్, మానుకొం డ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ పార్థసారథిరెడ్డి...





**సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడో లైన్ లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం కు రాజ్యసభ సభ్యులు, హెట్రో డ్రగ్ అధినేత డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి శనివారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21శనివారం నుండి 26వ తేదీ గురువారం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు విగ్రహ దాతలు రాజ్యసభ సభ్యులు, హెట్రో డ్రగ్ అధినేత డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఉదయం 7:30 కి దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకోగా అర్చకులు ఎంపీ పార్థ సారథిరెడ్డి కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ సాదరంగా స్వాగతం పలికి కమిటీ తరఫునచిరు సత్కారం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులురాగాల చంద్రారెడ్డి శ్రీమతి సత్యవతి ఆలయ నిర్వహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్ ఆచార్యులు, ట్రస్ట్ చైర్మన్ శ్రీ సోమిశెట్టి శ్రీధర్, గాదె నాగు, తోట కిరణ్ వెనిగళ్ల మహేష్, రాగాల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.




## సత్తుపల్లి ఎమ్మార్వోగా లక్ష్మి...

**సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**



సత్తుపల్లి తహసిల్దారుగా ముదిగొండ మండలం నుంచి డిప్యూటీ తాసిల్దారుగా నిధులు నిర్వహిస్తున్న కుందూరు లక్షి మని నియమిస్తూ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తాసిల్దారుగా లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ పున్నం సత్యనారాయణ నాలుగు నెలల పాటు దీర్ఘకాలిక సెలవు పై విదేశాలకు వెళ్లడంతో ఈ కాళీ లో జిల్లా కలెక్టర్ ముదిగొండ మండలంలోని డీటీగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మికి పూర్తి తాసిల్దార్ హోదాన్ని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గంగారంలో కోలాహలంగా సీఎం కప్ క్రీడలు పోటీలు...

**- క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి...**

**- పోటీల్లో పాల్గొన్న 30 క్రీడాకారుల జట్లు....**

సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :





సత్తుపల్లి మండలం గంగారం దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామరెడ్డి (చిట్టి నాయన) గ్రామ అభివృద్ధి ప్రదాత మండల యువ కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లాసహకారంతో నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు శనివారం కోలాహలంగాప్రారంభమయ్యాయి. అట్టహాసంగా ప్రారంభమైన నియోజకవర్గస్థాయి ఈ క్రీడా పోటీలలో ఐదు మండలాల నుంచి యువతీ యువకుల క్రీడాకారులు జట్లు30 పాల్గొనగా గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరైక్రీడలనుప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి మండల, మండల స్థాయి నుంచి నియోజకవర్గస్థాయిలో యువతి, యువకులకు క్రీడ పోటీలు నిర్వహించడం వల్ల వారిలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసినట్లు అవుతుందని అన్నారు. ఈ క్రీడల వల్ల పలు గ్రామాల నుంచి యువత యువకులు పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించటమే కాకుండా క్రీడలు పట్ల మానసిక ఉల్లాసంతో పాటు, శరీర దారుఢ్యంతో ఎంతో ఆనందం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఈ సందర్భంగా అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి యువతీ యువకులు 30 జట్లు పాల్గొని వాలీబాల్, కబడ్డీ, కోకో, రన్నింగ్ ,క్రీడల్లో పాల్గొంటున్నారని ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు వివరించారు. ఈ క్రీడా పోటీలను నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 20 మందికి పైగా పిఈటి లు హాజరై క్రీడలను ఆడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెజవాడ రాధ , దాసరి మధుబాబు బృందం కోలగట్ల చెన్నారావు, వార్డు సభ్యులు కావేటి అప్పారావు, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఏలో స్పందనకు గోల్డ్ మెడల్

**ఖమ్మం ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లాకు చెందిన పుచ్చకాయల స్పందన జేఎన్టీయూహెచ్, హైదరాబాద్‌లో ఎంబీఏ గోల్డ్ మెడల్ సాధించి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. జేఎన్టీయూహెచ్ లో ఎంబీఏ చదివి, కాలేజీ టాపర్‌గా నిలిచి విశ్వవిద్యాలయ గోల్డ్ మెడల్ అందుకోవడం విశేషం. ఈ విజయ ప్రయాణంలో ఆమె తల్లిదండ్రులు పుచ్చకాయల ప్రభాకర్ విజయలక్ష్మి, మామ ప్రముఖ విద్యావేత్త కాకాని వీర బ్రహ్మం , ముఖ్యంగా అత్త కాకాని పద్మజ ప్రోత్సాహంతో ఆమె పట్టుదల, సమయపాలన, కృషి కుటుంబ సహకారం ఈ విజయానికి కారణమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# చివరి అంకానికి చేరుకున్న "మున్సిపల్ ఫోర్"

**- రేపటితో మున్సిపల్ ప్రచారానికి తెర...**

**- కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటి....**

**సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**





మున్సిపల్ ఎన్నికల పోలింగ్ తేదీ కేవలం మూడు రోజులు సమయంఉండటంతో రంగంలో ఉన్న ప్రధాన పార్టీలఅభ్యర్థుల ప్రచార గడువు రేపు సాయంత్రంఅయిదు గంటలకు తెరపడడంతో ఆ అయ పార్టీలు తమ అభ్యర్థుల విజయం కోసం ఎత్తుకు పై ఎత్తు వేస్తున్నారు. ఈనెల 11వ తారీకు నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలకి ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి, కల్లూరు, మున్సిపాలిటీలను కైవసం చేసుకోవటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్నికల ఇన్చార్జి అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జీలు ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, బేబీ స్వర్ణకుమారీ, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ప్రత్యేక ప్రణాళికల తోముందుకుదూసుకెళ్తున్నారు. ఇప్పటికే పై రెండు మున్సిపాలిటీల్లో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రధాన రహదారుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సత్తుపల్లి 23 మంది కౌన్సిలర్ అభ్యర్థులు, కల్లూరు లో 20 మంది కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల రోడ్ షోలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్తేజ పరచడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పై రెండు మున్సిపాలిటీల కౌన్సిలర్ అభ్యర్థుల విజయం కోసం మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పై రెండు మున్సిపాలిటీలలో సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులను దిశా నిర్దేశం చేశారు. పై రెండు మున్సిపాలిటీల్లోబిజెపి పార్టీకి చెందిన అభ్యర్థుల విజయం కోసం కర్ణాటక తమిళనాడు కో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలోఅభ్యర్థుల విజయం కోసం రోడ్ షోలు నిర్వహించి పార్టీ కార్యకర్తలను నాయకులను ఉత్సాహపరిచారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన వారు తమ అభ్యర్థుల విజయం కోసం ఎత్తుకు పైఎత్తులు వేసుకొని వార్డుల్లో తీవ్రంగా ప్రచారం చేసుకుంటూ ఓటర్లను ఓట్ల కోసంప్రసన్నంచేసుకుంటున్నారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ చెందిన అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థుల మధ్య అన్ని వార్డులలో ముఖాముఖి పోటీ జరుగుతుంది.

**- ఈ వార్డుల్లో తీవ్ర పోటీ...**

సత్తుపల్లి మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో మున్సిపాలిటీల్లోని, 2, 3, 6, 17, 18, 19, ఈ ఏడు వార్డులలో జనరల్ మహిళకు రిజర్వ్ చేశారు. ఈ వార్డుల్లో గెలిచిన అభ్యర్థులకే మున్సిపల్ కిరీటం దక్కనుండటంతో ఈ వార్డులో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన వారు గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ వార్డుల్లో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, పార్టీలకు చెందిన అభ్యర్థులు రంగంలో ఉన్నప్పటికీ త్రిముఖ పోటీ జరుగుతున్న, పోటి మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థుల మధ్య పోటి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు రెండో వార్డ్ నుంచి నాయుడు రాధిక మూడో వార్డు బొంతు సుమలత, ఆరో వార్డు తోట సుజలా రాణి, ఏడవ వార్డు ఎండి నసీమా, 17వ వార్డు చావా స్వరూపారాణి 18 వార్డు పరస మానస, 19 వార్డు కర్నాటి విజయ కుమారి, పదో వార్డు మట్టా దేవజ్యోతి, పోటీ చేస్తుండగా, బిఆర్ఎస్ నుండి రెండో వార్డ్ వీరపనేని రాధిక మూడో వార్డు కూసం పూడి మాధురి, ఆరో వార్డు చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి మ్మ, ఏడవ వార్డు రామిశెట్టి రాజేశ్వరి, 17వ వార్డు కొత్తూరు తులసి, 18 వ వార్డు,వనమా మాధవి, 19 వార్డు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి పాకలపాటి లక్ష్మి, లు పోటీ చేస్తున్నారు. మెజార్టీ స్థానాలు వచ్చిన ఏ పార్టీ అయినా పై వార్డ్ నెంబర్ లో గెలిచిన మహిళా నారీమణులకే చైర్మన్ పీఠం దక్కి అవకాశం ఉందని అయ రాజకీయ పార్టీల కు చెందిన విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎన్నికల పోలింగ్ సమయం ఆసన్నమవడంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తమ ప్రచారాన్ని తీవ్రతరం చేశారు.



## రైతులకు ఉపయోగపడని ఫెర్టిలైజర్ యాప్ ను వెంటనే రద్దు చేయాలి

**మండల సిపిఎం కార్యదర్శి కే.వి రామిరెడ్డి డిమాండ్**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

రైతులకు ఉపయోగపడని ఫెర్టిలైజర్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయలేక విఫలం కావడం పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మండల సిపిఎం పార్టీ, దాని అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు, రైతులు శనివారం నేలకొండపల్లి లోని రైతు వేదిక (మండల వ్యవసాయ అధికారి కార్యాలయం) ముందు ధర్నా




ఆందోళన నిర్వహించారు. రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అనంతరం, స్థానిక మండల వ్యవసాయ అధికారి యం.రాధకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా కొనుగోలు కోసం ఫర్టిలైజర్ యాప్ ని ఉపయోగించుకొని వ్యవసాయం చేయలేకపోతున్నారని విమర్శించారు. రైతులు వ్యవసాయం చేసేది వదిలివేసి అధికారుల చుట్టూ, దుకాణాల చుట్టూ యూరియా కోసం తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే యాప్ ను రద్దు చేసి పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా రైతులందరికీ యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బోదులబండ, మంద్రాజుపల్లి గ్రామాల్లో నిన్న, ఈరోజు ఆన్లైన్ లలో 450 కట్టలు బుకింగ్ అయిపోయాయని రైతులు వ్యవసాయం చేయాలంటే యూరియా ఎక్కడి నుంచి తేవాలో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని ఆయన అన్నారు. మండలం లోని రైతు వేదిక క్లస్టర్ యూనిట్ గా రైతులందరి పేర్లు నమోదు చేసుకుని అవసరానికి తగిన యూరియా అందించాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, రైతు సంఘం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మూటాపురం సర్పంచ్ ఏలూరు రామారావు, రాజేశ్వరపురం ఉపసర్పంచ్ రాసాల నవీన్, నాయకులు బలుసు ప్రమీల, పెద్దిరాజు నరసయ్య, దుగ్గి నరసింహారావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, మహేశ్వర నాగేశ్వరరావు, కొత్తూరు వెంకటాచారి, పోతన బోయిన పెరుమాళ్ళు, పెదపాక మల్లేశ్వరరావు, యలమద్ది లెనిన్, కూరపాటి ప్రసాద్ పొన్నం శివరాజు, ఎర్రబోయిన గంగయ్య, వాసంశెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

విద్యార్థులు తమ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సరిపడే నైపుణ్యాలను మెరుగుపరచుకుని కోరుకున్న ఉద్యోగాలను సాధించాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్) కెరీర్ గైడెన్స్, ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో 21వ శతాబ్దం పరివర్తనీయ నైపుణ్యాలు అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్యోగాలకు సంసిద్ధులను చేయడంలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మాస్టర్ ట్రైనర్ డి.అంటోనీ విద్యార్థులకు మూడు రోజుల పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, క్రియేటివ్ థింకింగ్, ప్రాబ్లమ్స్ సాల్వింగ్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. నారాయణస్వామి, కెరీర్ గైడెన్స్!! ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. శ్రీనివాస్ కుమార్, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## మా ప్రాణాలు కాపాడండి.. సారూ..!

**మండల తహాశీల్దార్ వద్ద గోడు వెల్లబోసుకున్న బాధిత రైతులు**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

ప్రజలు, పశువుల ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని, మా ప్రాణాలైనా కాపాడండి సారూ అంటూ అప్పల నరసింహపురం బాధిత రైతులు అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అప్పలనరసింహాపురం లో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన పరిసర ప్రాంతాలలో ఉన్న వివిధ పంటలు దెబ్బతింటున్నాయని బాధిత రైతులు



ఇటీవల గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికను అందించాలని జిల్లా కలెక్టర్ స్థానిక మండల తహాశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఈ మేరకు శనివారం క్షేత్ర స్థాయిలో ఆ ఫ్యాక్టరీ పరిధిలోని మిర్చి తోటలను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు వారి గోడు ను అధికారులకు వినిపించారు. ఫ్యాక్టరీ వలన వచ్చే పొగ, దుమ్ము, కాలుష్యం వలన పంటలు దెబ్బతింటున్నాయని, భూసారం తగ్గి పంటలు దిగుబడి తగ్గుతుందని బాధిత రైతులు వాపోయారు. పరిసర ప్రాంతాలలో మంచినీటి కుంటలు అంతా రంగు మారిన నీటిని తాగిన పశువులు, ప్రజలు అనారోగ్యం పాలవుతున్నామని వారు చెప్పారు. పశువులు, ప్రజలు ప్రాణాలకు విలువ లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేము ఏ తప్పు చేశాం సారు..మాకు ఎందుకు ఇంత నష్టం, మీరే ఆదుకోవాలని బాధిత రైతులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదనరావు, జిపిఓ షేక్. జానీమియా, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నిర్వాహకుల గౌరవ వేతనాలు విడుదల

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులకు గౌరవ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసిందని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. నేలకొండపల్లి మండలం లోని 40 ప్రాథమిక పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు, 13, ఉన్నత పాఠశాలలో మొత్తం 101 మంది వంట నిర్వాహకులు పని చేస్తున్నారు. వీరికి ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వం పీయం పోషణ పథకంలో భాగంగా రూ.వెయ్యి లు, రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం రూ.2 వేల చొప్పున అందిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన బకాయిలు నవంబర్, డిసెంబర్ రెండు నెలల పెండింగ్ 101 మందికి రూ.2 వేల చొప్పున ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున వారి ఖాతాలో తాజాగా జమ అయ్యాయి. మొత్తం రూ.4.04 లక్షలను పథకం నిర్వాహకుల ఖాతాలో జమయ్యాయి. కాగా జనవరి నెలకు సంబంధించిన కేంద్రం అందించే రూ.1,000 గౌరవ వేతనంను ఈ నెల



5వ తేదిన వారి ఖాతాలో జమ చేశారు. గతంలో వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ కార్మికులు ప్రదక్షిణలు చేసే పరిస్థితి ఉంది. కానీ ప్రస్తుతం గౌరవ వేతనాలు నేరుగా వారి ఖాతాలలో జమ అవుతున్నాయి. గౌరవ వేతనాలు కార్మికుల జనవరి నెలకు సంబంధించిన వారి ఖాతాలో జమ చేసినట్లు ఎంఈఓ బి. చలపతిరావు తెలిపారు.




## యూరియా యాప్ పేరిట రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ధ్వజం**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

యూరియా యాప్ పేరిట రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులతో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు యూరియా శాపంగా మారిందని చెప్పారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ



రాష్ట్రంకు సరిపడా యూరియా కేటాయించినప్పటిపికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా పట్ల అనేక ఇబందులు గురించేస్తుందని ఆయన విమర్శించారు. యూరియా కోసం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా అనేక షరతులు పెట్టి రైతుల జీవితాలతో ఆడుకుంటుందని ఆయన అర్పించారు. యూరియా ఇప్పటికైనా సహకార సంఘాల ద్వారా ఇవ్వడం వల్ల ప్రభుత్వం, సహకార సంఘాలు బలోపేతం అవుతుందని అన్నారు, ఫర్టిలైజర్ షాపులకు అనుమతించడం వల్ల పేద రైతులకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రేటు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని, అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, కొండా హర్షవర్ధన్, గేల్లా సురేష్, జోగుపర్తి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## యాప్ తో సంబంధం లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలి

**తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ నేతలు డిమాండ్**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ యాప్ తో సంబంధం లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం లోని జిల్లా వ్యవసాయ కార్యాలయం నందు ఏ.డి.ఏ.ఓవాసవిరాణికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాని యాప్ తో సంబంధం లేకుండా మండలాల వారిగా రైతులకు సరఫరా చేయాలని వారు చెప్పారు. ఫిబ్రవరి, మార్చి నెలలో మొక్కజొన్న, వరి పొలాలకు యూరియా అవసరం చాలా ఎక్కువగా ఉంటుందని ఈ సమయం లో యూరియా కొరత రైతుల్ని ఆందోళన కలిగిస్తుందని వారు చెప్పారు. సన్న,చిన్నకారు రైతులు యాప్ ద్వారా యూరియాని పొందలేకపోతున్నారని వారు చెప్పారు. యాప్ రాత్రి 10 గంటలకు పనిచేయటం వలన రైతులు నమోదు చేసుకోవడం కష్టతరంగా ఉందని వారు అన్నారు. అనేక మంది రైతులు యూరియా లేక కాంప్లెక్స్ వాడాల్సిన పరిస్థితి వస్తుందని వారు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆన్లైన్ ద్వారా కాకుండా నేరుగా మండలాలకు యూరియా సరఫరా చేయాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు, డివిజన్ నాయకులు దండా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



